S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 69 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 23 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131




# ఇస్రో మరో ప్రయత్నం

## రేపు బాహుబలి రాకెట్ ప్రయోగం

## తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో చైర్మన్ నారాయణన్



సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది.

04



# భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

## మీనాగట్ట అడవుల్లో ఆయుధ తయారీ కేంద్రం

## భారీ ఎత్తున పేలుడు పదార్థాల పట్టివేత

2






# రాష్ట్రపతికి వీడ్కోలు

- ముగిసిన శీతాకాల విశ్రాంతి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విశ్రాంతి పూర్తి చేసుకుని తిరిగి ఢిల్లీకి బయలుదేరారు. సోమవారం ఉదయం రాష్ట్రపతికి సీఎం రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు.

2



# సమ్మిట్‌తో ప్రతిష్ట

## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కేసీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 22:** తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు.

మిగతా 2 లో

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కేసీఆర్ తీరుపై ఉత్తమ్ విమర్శలు

2

# ఒకే గొడుగు కిందకు

## రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

- భూభారతి పోర్టల్ తో అనుసంధానం
- ఒక్కక్లిక్‌తో రైతులకు పూర్తి భూసమాచారం
- ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన
- సీసీఎల్‌కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



నేషనల్ హెరాల్డ్ కేసులో

# ఈడీ సవాల్

- ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్
- సోనియా, రాహుల్‌కు నోటీసులు.. మార్చి12కు విచారణ వాయిదా



.. వివరాలు 3లో




# జోక్యం చేసుకోలేం

జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు

2

# జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

ఫెస్టివల్ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



.. వివరాలు 2లో

# రన్‌వేపై కూర్చొని రాత పరీక్ష



హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చొని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.

4

# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం
- లాటరీ, రిటైలర్ మార్జిన్ పెంపుపై పరిశీలన
- ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి :** లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్

మిగతా 2 లో



# రాష్ట్రపతికి వీడ్కోలు

**ముగిసిన శీతాకాల విశాంత్రి**

**హైదరాబాద్, డిసెంబర్22:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లో శీతాకాల విశ్రాంతి పూర్తి చేసుకుని తిరిగి ఢిల్లీకి బయలుదేరారు. డిసెంబర్ 17 నుంచి 22 వరకు సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయం (బొల్లారం)లో బస చేశారు. సోమవారం ఉదయం హకీంపేట్ వాయుసేన స్టేషన్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి సీఎం రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అతిథులతో సంభాషించారు. ఈ శీతాకాల విశ్రాంతి కాలంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి సంబంధిత అంశాలపై కూడా దృష్టి సారించారు.

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

**జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**




**హైదరాబాద్, డిసెంబరు 22:** జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

**హైదరాబాద్, డిసెంబరు 22:** విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ది చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

# మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

**ఛత్తీస్‌గఢ్, డిసెంబర్22:** ఒడిశా–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధ సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన జవాన్లు, మీనాగట్ట అడవుల్లో భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలు, ఆయుధాలను వెలికితీశారు. సరిహద్దు జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందింది. దీనితో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని, ప్రదేశంలో మావోయిస్టులు నిల్వ చేసిన భారీ ఆయుధ గిడ్డంగిని గుర్తించారు. ఆయుధ తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేసి, అక్కడున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వాటిలో భారీ ఎత్తున ఐఈడీ పేలుడు పదార్థాలు, వైర్లు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి మరియు కొన్ని దేశవాళీ తుపాకులు ఉన్నాయి. వీటితో పాటు మావోయిస్టులకు సంబంధించిన యూనిఫామ్‌లు, కిట్ బ్యాగులు మరియు విప్లవ సాహిత్యాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు లభించడంతో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు. మావోయిస్టులు భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుడు పదార్థాలను అమర్చాలని భావించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా జల్లెడ పడుతున్నామని, అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ చౌహన్ మాట్లాడుతూ.. ఈ కార్మాగారం మావోయిస్టులు భద్రతా బలగాలపై దాడులు చేయడానికి ఆయుధాలు తయారు చేసేందుకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. డంప్‌ను ధ్వంసం చేయడం వల్ల వారి కార్యకలాపాలకు, నిర్వహణకు అటకాయం ఏర్పడుతుందని అన్నారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ఉధృతం చేశామని పేర్కొన్నారు. మార్చి 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా అంతం చేయాలనే లక్ష్యంతో భద్రతా బలగాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని తెలిపారు.



# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కేసీఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు




**పెద్దపల్లి, డిసెంబర్ 22:** కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. 1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారం పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి

'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో–అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ



పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్‌లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీలుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సర్పంచుల ప్రమాణ స్వీకారం

**గ్రామ పాలనకు కొత్త అధ్యాయం ● ప్రజల ఆకాంక్షలే మార్గదర్శకం**



**హైదరాబాద్, డిసెంబర్ 22 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఈ సందర్భంగా సందడిగా మారాయి. ప్రజాప్రతినిధులు తమ పదవీ బాధ్యతలు స్వీకరించడంతో గ్రామ పాలనకు కొత్త ఊపిరి వచ్చినట్టయింది. ప్రమాణ స్వీకార కార్యక్రమాలను సంబంధిత ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించగా, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై నూతన సర్పంచులను అభినందించారు. పూలమాలలు, శాలువాలతో సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా పాలన సాగిస్తామని స్పష్టం చేశారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, ఉపాధి హామీ పనులు, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనిచేస్తామని తెలిపారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా గ్రామసభల ద్వారా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, అవినీతి, పక్షపాతం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. యువత, మహిళలు, రైతులు, దళితులు, బీసీలు, మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు%–%అధికారుల సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన పనులు, నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో నూతన సర్పంచులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల అనంతరం కొన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి, ప్రాధాన్యతా పనులపై చర్చించారు. గ్రామ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు రూపొందించడంపై దృష్టి సారించారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం కీలకంగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే గ్రామాలు నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా, నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారంతో తెలంగాణ గ్రామ పాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది అని చెప్పవచ్చు.

# జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్‌కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం



లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం, ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబరు 22:** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీ ఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

# ఒకే గొడుగు కిందకు

## రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

- భూభారతి పోర్టల్ తో అనుసంధానం
- ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూసమాచారం
- ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన
- సీసీఎల్‌కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 22 :** భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా వేగవంతంగా అందించడానికి రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే ప్లాట్ ఫామ్ మీదకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే జనవరి నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సోమవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని సి.సి.ఎల్.ఎ. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సిసిఎల్ ఎ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా ఆఫీసును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటివరకు కొంతమార్పు కనిపించాలని అన్నారు. వరుసగా విభాగాల వారీగా సమీక్షించడం కూడా జరుగుతుందని ఇందుకు సంబంధించి అధికారుల పూర్తి సమాచారంతో సిద్దంగా ఉండాలన్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రైవేటు వ్యక్తుల పేరు మీదే ఉన్నాయని ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలని, అలాగే అసైన్డ్ , భూధాన్ భూములపై సమీక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి, కోర్టు కేసులన్నింటిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగానిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఒక్క క్లిక్‌తో రైతుకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా అదేవిధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్, నాలా ఆర్డర్లు, ఆర్వోఆర్ , గ్రామాల నక్షా, ఫీడ్ బ్యాక్ వంటి పూర్తి సమాచారం లభించేలా సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలతో అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ ను రూపొందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థ ఆధునీకరణ చేసే ప్రతిపనిలో సామాన్యుని కోణం ఉండాలని ఎలాంటి లోపాలకు, తారుమారుకు ఆస్కారం లేకుండా సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరచాలని సూచించారు ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ ఇన్‌ఛార్జి కార్యదర్శి మంధా మకరంద్. ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో టెస్కోకు ప్రభుత్వ శాఖల వస్త్ర ఆర్డర్లు అందజేయాలి

### ఆదేశాలు పాటించని శాఖలపై చర్యలు

### మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 22:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమకు అవసరమైన వస్త్రాల ఆర్డర్లను వారం రోజుల్లో టెస్కో (తెలంగాణ స్టేట్‌కోఆపరేటివ్‌హ్యాండ్లూమ్ వీవర్స్‌సొసైటీ%-%టెస్కో)కు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. నిర్దేశిత గడువులో ఆర్డర్లు ఇవ్వని శాఖలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు సచివాలయంలో చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, టెస్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025%-%26 సంవత్సరానికి గాను అన్ని ప్రభుత్వ శాఖలు తమ వస్త్ర అవసరాలకు సంబంధించిన ఇండెంట్లను వారం రోజుల్లో టెస్కోకు అందజేయాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అలాగే, వివిధ శాఖలు టెస్కోకు బకాయి ఉన్న నిధులను వెంటనే చెల్లించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. 2026%-%27 సంవత్సరానికి ఇప్పటివరకు కేవలం నాలుగు శాఖల నుంచే ఆర్డర్లు వచ్చాయని, మిగిలిన శాఖలు కూడా వారం రోజుల్లో తమ ఆర్డర్లు ఇవ్వాలని అధికారులను కోరారు. వస్త్రాల ఇండెంట్‌తో పాటు 50 శాతం నిధులను అడ్వాన్స్‌గా చెల్లిస్తే, టెస్కో వెంటనే వస్త్ర ఉత్పత్తిని ప్రారంభించి సకాలంలో సరఫరా చేయగలదని సమావేశంలో స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాలను నిర్ణీత కాలవ్యవధిలో ఉత్పత్తి చేసి అందజేయాలని టెస్కో అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సంస్థల నుంచి వస్త్ర కొనుగోలుకు వంద శాతం ఆర్డర్లు టెస్కో ద్వారానే తీసుకునేలా చర్యలు చేపట్టాలని, ఆ ఆర్డర్లను చేనేత మరియు పవర్‌లూమ్ సంఘాలకు వర్క్ ఆర్డర్లుగా మళ్లించి నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని జౌళి శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, స్త్రీ%-%శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య, టెస్కో అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# హెరాల్డ్ కేసులో ఈడీ సవాల్

### ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

### సోనియా, రాహుల్‌కు నోటీసులు.. మార్చి 12కు విచారణ వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబరు 22(ఆర్ఎన్ఎ): నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# కేటీఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

### కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క



**హైదరాబాద్, డిసెంబరు 22:** ఫుట్‌బాల్ ఆడుకోవడం సీఎం రేవంత్‌కు బాగా తెలుసని, కేటీఆర్‌ను ఎలా ఫుట్ బాల్ ఆడుకోవాలో అలా ఆడుకుంటాడని కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటామన్న కేటీఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఘాటుగా స్పంఇంచారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ÷ర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# రెచ్చగొట్టే ప్రసంగాలతో మావో ఐడియాలజీ ప్రచారం

### గాదె ఇన్నియ్యపై రిమాండ్ రిపోర్టు

**హైదరాబాద్,డిసెంబరు 22:** మాజీ మావోయిస్ట్, సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యపై నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్ఐఏ అధికారులు తాజాగా ఆయనను అరెస్ట్ చేశారు. ఇన్నయ్య రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు బయటపడ్డాయి. రిమాండ్ రిపోర్టులో ఏముందంటే.. 'అక్టోబర్ 18వ దేశ భద్రతకు హాని కలిగించేలా గాదే ఇన్నయ్య వ్యాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య తీవ్ర వాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియలకు 200 మంది హాజరయ్యారు. అంత్యక్రియల వద్ద అమరుల బంధుమిత్రుల సంఘం పేరుతో బహిరంగ సభ ఏర్పాటైంది. ఈ సభలో విద్వేషాలు రెచ్చగొట్టి మావోయిస్టు ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాదె ఇన్నయ్య పిలుపునిచ్చాడు. దేశంలో కుట్రలు చేసి భద్రతకు హాని కలిగించాలని తీవ్రవాఖ్యలు చేశాడు. దేశంలో అనేక చోట్ల విధ్వంసాలకు పాల్పడాలని కుట్రపన్నాడు. నవంబర్ 24న కేసు నమోదైంది. సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతు తెలపడంతో పాటు వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తానని ప్రసంగించాడు. ప్రజలను విద్వేషాల వైపు రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. గాదె ఇన్నయ్యకు అనేకమంది మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నాయి. మావోయిస్టు రిక్రూట్మెంట్‌తో పాటు పార్టీకి ఫండింగ్ కూడా చేశాడు. ఇలాంటి వ్యక్తులు బయట ఉంటే ప్రమాదకరం' అని ఉంది. మావోయిస్టు నేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత గాదె ఇన్నయ్య ఛత్తీష్‌గడ్ వెళ్లారు. హిడ్మా తల్లిని కలిశారు. అక్కడున్న నేషనల్, స్టేట్ మీడియాతో పాటు యూట్యూబ్ ఛానళ్లతో హిడ్మా మరణంపై ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. ఈ సమయంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా మాట్లాడారు. అమిత్ షా తీరును తప్పుబట్టారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై ఎన్ఐఏ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే చాలా సార్లు నోటీసులు పంపింది. తాజాగా, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఇన్నయ్యపై కేసు నమోదు చేసింది.



సంపాదకీయం

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం!

రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్‌ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

# రన్‌వేపై కూర్చొని హోంగార్డు రాత పరీక్ష

- ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్



**భువనేశ్వర్, డిసెంబర్ 22:** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై నేలపై కూర్చొని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చొని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం. వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.



# ఇస్రో మరో భారీ ప్రయత్నం

రేపు బాహుబలి రాకెట్ ప్రయోగం





**నెల్లూరు,డిసెంబర్ 22:** సతీశ్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది.

ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌వీఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌వీఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌వీఎం-2 ఎం6 ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల, డిసెంబర్ 22:** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది. నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.



# భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం


ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్- న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగు పరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్‌ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు

రష్యా అధికారుల ధ్రువీకరణ

**మాస్కో, డిసెంబర్ 22:** ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.



# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

మొదటి పేజీ తరువాయి

మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.



## సీఆర్‌డిఏ అధికారులతో చంద్రబాబు సమావేశం

### జరుగుతున్న పనుల ప్రగతిపై ఆరా

**అమరావతి :** రాజధాని అమరావతిలో జరుగుతన్న అనేక పనులు, అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీసారు. సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు. రాజధానిలో అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సీఆర్డీఏ అథారిటీ సమీక్షించనున్నది. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు- మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర్ణయం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సాయంత్రం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి.

పశువుల పాకలో పుట్టి... గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు తాగ్యాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబుతోంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం**

"గత ఐదేళ్లలో అసమర్ధ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాం. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాం. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం.



క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు పథకం, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం,పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇలా అన్ని విధాలా క్రిస్టియన్ మైనారిటీలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి,44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం" అని వెల్లడించారు.

**క్రైస్తవులకు ఆర్థిక చేయూత**

"క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. 2014 నుంచి 2018 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశాం. వీటిలో 377 చర్చిల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. గుంటూరులో క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం రూ.10 కోట్లు ఖర్చు చేశాం. మరిన్ని నిధులు విడుదల చేసి ఈ ఏడాది క్రిస్టియన్ భవనాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవ సోదర సోదరీమణులకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. వార్షిక ఆదాయంరూ. 3 లక్షల లోపు ఉన్న వారికి రూ. 60,000,రూ. 3 లక్షలకు పైగా ఉన్న వారికి రూ. 30,000 ఇస్తున్నాం. దీని కోసం ఈ ఏడాది రూ.1.50 కోట్లు కేటాయించాం" అని చంద్రబాబు తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు**

"సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్టలేనివి. ఇవి లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి.

గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని



అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన

ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్ధపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.



## ఎస్ఆర్ డిజి స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

**కరీంనగర్, డిసెంబర్ 22(సమయం న్యూస్) :** ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయం తిని పురస్కరించుకుని కరీంనగర్ అశోక్‌నగర్ లోని ఎస్ఆర్ డిజి స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, అబాకస్ 2.0 వ్యవస్థా పకులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు అడ్డగట్ల గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత, విద్యాపరమైన ఎదుగుదలకు గణితం ఎంతో దోహదపడుతుందని, గణితంపై పట్టు సాధించడం ద్వారా విద్యార్థులు తమ మేధోశక్తిని పెంచుకోవచ్చని సూచించారు. ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్‌చార్జి శశిధర్ మాట్లాడుతూ సమాజంపై గణిత శాస్త్ర ప్రభావం ఎంతో ఉందని, ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి గణితం అత్యవసరమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ విద్యార్థుల మానసిక శ్రేయస్సు, పురోగతికి గణితం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత నమూనాలు (ప్రాజెక్టులు), ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సంతృప్తికరంగా పంచాయతీ ఫలితాలు

### మంత్రులకు సీఎం ప్రత్యేక అభినందనలు

**హైదరాబాద్, డిసెంబరు 22:** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డికి ఘన సన్మానం

**గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు - డాక్టర్ దేశ బోయిని నర్సింలు**



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 22:** గ్రామాలే దేశా నికి పట్టుకొ మ్మాలని, అలాంటి గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలకం అని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కవిత రామ్మోహన్ రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపిన డాక్టర్ దేశ బోయిని నర్సింలు మాట్లాడుతూ ఆదర్శ గ్రామం ఎర్రవల్లి గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సమాజా సేవకులు కవిత రామ్మోహన్ రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకోవడం అభినందనీయం అని ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు,తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా రేపటి భవిష్యత్తు అయిన బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్ గా బాలల హక్కుల పరిరక్షణ,బాల్యవివాహాలు,బల కార్మికులు లేని సమాజం, అందరికీ విద్యా వంటి అన్ని రంగాలలో గ్రామందివృధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సభిత కరుణాకర్ వార్డు మెంబర్లు శ్రీను నగేష్ కరుణేష్ మాస్టర్ స్వామి సత్యం శ్రీశైలం నారని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**ఇంటింటికి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ**



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 22:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ము న్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం ఇంటింటికి ఉచితంగా క్యాలెండర్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, గతంలో కౌన్సిలర్గా పనిచేసిన కాలంలో వార్డు అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని మీ ప్రేమ అనురాగం కలకాలం ఇలాగే ఉండాలని రానున్న రోజుల్లో సేవలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున 12 వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డిడి కాలనీ బండ్ల గూడ జాగీర్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**బండ్ల గూడ,డిసెంబర్,22(సమయం న్యూస్) :** డిడి (ఐఐ) కాలనీ బండ్ల గూడ జాగీర్ నూతన కమిటీని 2026-2027 రెండు సంవత్సరాలకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు:- 1.శశిధర్ రెడ్డి, 2.ప్రధాన కార్యదర్శి:- కత్తి వీరేశం. ఉపాధ్యక్షులుగా 1.ఆమన్,2.సాయినాథ్(లల్లూ),జాయింట్ సెక్రటరీ. 1.సంతోష్ రెడ్డి ట్రెజరర్ :- శివకుమార్. అడ్వైజర్ కమిటీ చైర్మన్ జమాల్ రెడ్డి,+ఎఖ, గోవర్ధన్ సింగ్,రాంచంద్రయ్య,రమణా రెడ్డి మరియు సీనియర్స్ అందరూ సభ్యులు,ఆర్గనైజింగ్ సెక్రెటరీలగా.ప్రణీత్ రెడ్డి,మరియు యూత్ వింగ్ అందరూ ఎన్నికైనారు వీరందరికి హార్థిక శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు సుదర్శన్, కాలనీ పెద్దలు రాం రెడ్డి, వెంటయ్య, మాణిక్ రెడ్డి వెంకట్ రెడ్డి, కోటేశ్వర్ రావు,నర్సింహా రావు,అమరేందర్,ప్రతాప్ రెడ్డి,యాస మల్ల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో సమస్యల పై వచ్చిన విన్నపాలను పరిష్కరించాలి.



**అదిలాబాద్ డిసెంబర్22( సమయం న్యూస్).:**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అధికారులు ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్లు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 68 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా పరిశీలించివివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు.

**డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడండి.**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ఐపీఎస్**



**నారాయణపేట, డిసెంబర్,22(సమయం న్యూస్) :** "విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నవిమ్మంచి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని,ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందనీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతశీ సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు.మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇంస్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూప్ కు యడ్ చేస్తారని, వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చెయ్యగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని, మొదట చిన్నా చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని, అలాగే ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ, వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని,ఎక్కువ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని, ప్రజలు ఒక్క ముఖ్య విషయం గర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు.మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు .కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఖీుఎవ ఎశీశీని, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ఞఞఞ.ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడి మాటలను మనసా వాచా కర్మణా నమ్మండి" అని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెశీటనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అవరాంట్ ను హోల్డింగ్ చెపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని అన్నారు.

## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్.**



**వికారాబాద్,డిసెంబర్,22(సమయం న్యూస్) :** మాజీ కేంద్ర మంత్రి, దివం గత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల , నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని ఎస్పీ వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు కె. డేవిడ్ విజయ్ కుమార్,అంజాద్ పాషా లు,పి.సురేష్ లు, ఆర్ఎస్ఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొని కాకా చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## సీతారాం నగర్ లో దాదాపు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



**హైదరాబాద్ డిసెంబర్22( సమయం న్యూస్). :** ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ సీతారాంనగర్ లో దాదాపు 35 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగినది. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మరో నాలుగు వీధుల సిసి రోడ్డు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాం నగర్ లో అనేక సిసి రోడ్లు ఇప్పటికే వేసామని,ఇప్పుడు వేసే రోడ్డు మరియు నూతనంగా పంపిన ప్రతిపాదనలతో దాదాపు అన్ని రోడ్లు పూర్తయితయని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. నీటి సమస్య, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్, హార్టికల్చర్ చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ తదితర పనులు అడిగిన వెంటనే చేసినందుకు ధన్యవాదాలు అన్నారు.మల్కాజ్గిరి సమగ్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తామని శ్రవణ్ అన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ ను పూలమాల మరియు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జి. హెచ్. ఎం. సి అధికారులు నవీన్, రమేష్, రాఖీూ బాలమణి, కాలనీ వాసులు సంతోష్, సురేష్, సుబ్రహ్మణ్యం, శశాంక్, మదన్, ప్రేమ్, రాజు బీజేపీ నాయకులు నందు యాదవ్,మురళి గౌడ్, మాధవ్ యాదవ్ మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం డిసెంబర్22( సమయం న్యూస్).:** క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్షిప్లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు . రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒకరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 60 దరఖాస్తులు



**కామారెడ్డి డిసెంబర్22( సమయం న్యూస్).:** ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో మొత్తం 60 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రెవెన్యూ, డీడబ్ల్యూఓ (ఐబొ) , వ్యవసాయం, విద్య, వైద్యం, పెన్షన్ శాఖలకు సంబంధించిన 60 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.సబ్ కలెక్టర్ కిరణ్మయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కైట్ ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ కె. రామకృష్ణా రావు సమీక్ష



**హైదరాబాద్, డిసెంబర్ 22 (సమయం న్యూస్) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్న కైట్ ఫెస్టివల్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు.

గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి గౌరవ మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్య పెంపు , పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు. పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వి. క్రాంతి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా పలు కార్యక్రమాలను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 13 నుంచి 15 వరకు పరేడ్ గ్రౌండ్స్ లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నామని, ఇందులో దేశీ–విదేశీ గాలిపటాల కళాకారులు పాల్గొంటారని చెప్పారు. అదేవిధంగా నగర పరిసర ప్రాంతాల్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించి సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా డ్రోన్ పైలట్లు పాల్గొనే డ్రోన్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించనున్నట్లు, ఇది పండుగ వేడుకలకు ఆధునిక సాంకేతికతను జోడిస్తుందని వివరించారు. అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, సంక్రాంతి వేడుకలను ప్రజలకు మరపురాని అనుభవంగా మార్చాలని సిఎస్ ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫంరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, మను చౌదరి, టిజి ఎస్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్, సమాచారశాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాల సేవలు భేష్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్

### ఘనంగా భరోసా కేంద్రం వార్షికోత్సవం




**కరీంనగర్ డిసెంబర్22( సమయం న్యూస్).:** కరీం నగర్ జిల్లాలో భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అనాన్నరు. పోలీసు శాఖ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రేకుర్తి– కొత్తపల్లి రోడ్డులో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మాధక ద్రవ్యాలు, పిల్లలు, మహిళలపై వేధింపులు వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణకు, వేధింపులకు గురైన సమయంలో ఆదరణకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. భరోసా కేంద్రాల్లో వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నందున బాధితుల్లో ధైర్యాన్ని నింపుతాయని అన్నారు. కరీంనగర్ భరోసా కేంద్రంలో కేసులు తక్కువగా నమోదవడం మంచి విషయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రం ఎన్నో మైలురాళ్లను దాటిందని తెలిపారు. అనేక కేసుల్లో మహిళలకు చిన్నారులకు అండగా నిలిచి బాధితుల్లో ధైర్యాన్ని నింపిందని అన్నారు. బాధితులకు వైద్య, న్యాయ సహాయం అందించడం కౌన్సిలింగ్ ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపి జీవితంలో ముందడుగు వేసేందుకు సహకరించడం భరోసా కేంద్రం ద్వారా సాధ్యమైందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు లైంగిక వేధింపులు, హింసకు గురైన సందర్భంలో బాధితులకు ఒకే చోట వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి వివిధ సేవలను అందించేందుకు కరీంనగర్ భరోసా కేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 47 ఫోక్సో, 13 అత్యాచారం కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధితులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు శిక్షణలు ఇప్పించామని అన్నారు. మహిళలు 18 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికలు ఎవరైనా నేరుగా గాని, పోలీస్ స్టేషన్ ద్వారా భరోసా కేంద్రం సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పోలీస్ అధికారులు, భవిత కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### పర్యవేక్షణలో సాగిన మాక్ ఎక్సర్సైజ్



**నిర్మల్ డిసెంబర్22( సమయం న్యూస్).:** నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో సోమవారం, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ– ఎన్ఎండిఏ), రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నేతృత్వంలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు, ప్రజల భాగస్వామ్యం, అధికారుల మధ్య సమన్వయం కొరకు ఈ మార్క్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు పరిస్థితులు ఏర్పడినట్లు కృత్రిమంగా సృష్టించి, సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరదలు, నదులు, ముంపు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను రక్షించుట, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రథమ చికిత్స అందించుట, ఆసుపత్రికి తరలించుట, పునరావాసం కల్పించుట, భోజనం, తదితర అంశాలను వాలంటర్ల భాగస్వామ్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యం కొరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో విపత్కర పరిస్థితిలు ఏర్పడితే వాటిని ఎటువంటి నష్టం కలగకుండా సులభంగా అధిగమించవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తత, తక్షణ స్పందన, సహాయక చర్యలు, వైద్య సహాయం, పునరావాసం వంటి అంశాల ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ప్రజలకు, ఎన్ సిసి విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవరత్నం, నరసింహా రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే-65 అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### NH-65 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**సంగారెడ్డి, డిసెంబర్ 22( సమయ్యం న్యూస్). :** జిల్లా పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి–65 (చీఎ–65) విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాNHAI రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్, విద్యుత్ తదితర అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా NH–65 పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ NH–65 అభివృద్ధి పనులు జిల్లాకు అత్యంత కీలకమని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల అమలులో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అధికారులు ఈ చేపట్టిన పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ లో ఉన్న పనులు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించగా, ఆయా అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, నేషనల్ హైవే అథారిటీ ఎస్ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్‌డీఓ రాజేందర్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల అధికారులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**కోస్గి మున్సిపల్(మం)డిసెంబర్,22(సమయం న్యూస్) :** కొడంగల్ నియోజక వర్గం కోస్గి పట్టణ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 24వ తేదీన (బుధవారం) రానున్న నేపథ్యంలో, నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్,డీఎస్పీ నల్లపు లింగయ్య,కోస్గి సీఐ సైదులు, ఎస్సై లు, రెవెన్యూ అధికారులతో కలిసి కొడంగల్ రూట్ లోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ వద్ద భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్, ప్రజ ప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, బారికేడింగ్, ఎలిపాడు (హెలీప్యాడ్) స్థలం, ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమ వేదిక తదితర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కాన్వాయ్ రూట్ లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, వీఐపీ మరియు పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాల్లో క్రమబద్ధమైన నిర్వహణ చేపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జరిగే ప్రాంతంలో అదనపు పోలీసు బలగాలను మోహరించి, బారికేడింగ్ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు పోలీసు అధికారులకు సహకరించి, నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలిపి, భద్రతా నిబంధనలను పాటించాలని ఎస్పీ కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండి సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై లు నరేష్, బాలరాజు, విజయ్ కుమార్,తహేసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ గణిత దినోత్సవం

### రామానుజన్ నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయం అధ్యయనం ద్వారా

### గణితశాస్త్రంపై పట్టు సాధించిన గొప్ప మేధావి

### డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్.బి శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్ మున్సిపల్, డిసెంబర్,22(సమయం న్యూస్)** :కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారతీయ గణిత దిగ్గజం శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి అందించిన పరిశోధనలు మరియు ఆవిష్కరణలను గుర్తు చేస్తూ కొనియాడారు. రామానుజన్ నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయం అధ్యయనం ద్వారా గణిత శాస్త్రంపై పట్టు సాధించిన గొప్ప మేధావి అని తెలిపారు. గణిత శాస్త్రం శాస్త్రాలన్నింటికి తల్లి లాంటిదని అంతేగాక మన నిత్య జీవితంలో మరియు ఇతర శాస్త్రాల అధ్యయనంలో కూడా గణితం ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. గణితవేత్తలు స్వతహాగా జన్మిస్తారని,వారు తయారుచేయబడరని తెలిపారు. విద్యార్థులు గణితం పట్ల భయం వీడి ఆసక్తిని పెంచుకుని ముందుకు సాగాలన్నారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డా. కె. రమేష్ బాబు మాట్లాడుతూ రామానుజన్ 'పై' విలువ మరియు దానిపై వివిధ సూత్రాలను కనుగొనడమే గాక రామానుజన్ సంఖ్యగా పేరొందిన 1727 అను అతి సాధారణ సంఖ్యను విశిష్టమైన రెండు ఘనాల మొత్తంగా వివరించిన గొప్ప గణిత మేధావి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్. శ్రీనివాస్, డా. ఇ. నర్మ్లా ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటిసారిగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర కమిటీకి మహిళ పాత్రికేయురాలు మధు శ్రీ



**ఖమ్మం , డిసెంబర్ 22 : ( సమయం న్యూ స్ ):** ఖమ్మం జిల్లా నుండి ఒ క మహి ళ పాత్రికేయురాలు నలుబోల మధుశ్రీ , టి డబ్ల్యూ జె ఎఫ్ అనే జర్నలిస్ట్ యూనియన్ నుండి రాష్ట్ర కమిటీ కు ఎంపిక కావడం విశేషం. ఇది ఖమ్మం జిల్లా చరిత్రలోనే తొలిసారి . ఒక హిందీ జాతీయ పత్రికకు దశాబ్ద కాల ం నుండి మధు శ్రీ పాత్రికేయురాలు గా విధులు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారి గా మహిళలకు ప్రాధాన్యత కల్పించి , రాష్ట్ర కమిటీకి మహిళ జర్నలిస్టును ఎన్నుకోవడం అభినందనీ య మని పలువురు జర్నలిస్టులు హర్షం ప్రకటిస్తున్నారు.హిందీ జాతీయ పత్రిక లో పనిచేస్తున్న నలుబోల మధుశ్రీ ని రాష్ట్ర కమిటీ కి ఎంపిక చేయటం అభినందనీయమని పేర్కొంటున్నారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగిన నలు బోల మధు శ్రీ తో పాటు రాష్ట్ర కార్యవర్గంలో సీనియర్ పాత్రికేయులు సత్తుపల్లి డివిజన్ నుండి బాలకృష్ణ ఖమ్మం నుండి మా రెడ్డి నాగేందర్ రెడ్డి లను ఎంపిక చేశారు. టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు లో జరిగింది.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలకం

**పిడ్చేడ్ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డి కీ సన్మానం.**



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 22 :**గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలకం అని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు పిడ్చేడ్ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డినీ సన్మానించి మాట్లాడుతూ అడ్వకేట్, బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా గజ్వేల్ కోర్ట్ ఏజిపి అనుభవం ఉన్న మంచి నాయకుడు అశోక్ రెడ్డినీ సర్పంచ్ గా ఎన్నుకోవడం అభినందనీయం అని ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు,తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ముక్యంగా రేపటి భవిషత్తు అయిన బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్ గా బాలల హక్కుల పరిరక్షణ,బాల్యవివాహాలు,బల కార్మికులు లేని సమాజం , అందరికీ విద్యా వంటి అన్ని రంగాలలో గ్రామందివృధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాటోజీ నరసింహ్మా చారి, పవన్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు

## పల్లురాళ్ళు తాండ గ్రామ సర్పంచ్ గా విశ్లవత్ మోతీలాల్ ప్రమాణ స్వీకారం





**కొడంగల్ మండలం, డిసెంబర్,22(సమయం న్యూస్) :** కొడంగల్ మండల ం పల్లురాళ్ల తండా గ్రామ సర్పంచ్ గా విశ్లవత్ మోతీలాల్ .ఉప సర్పంచ్ గా బుజ్జి బాయి. 1 వ వార్డు సభ్యులు.వి రవీందర్. 2వ వార్డు రత్ని బాయి. 3 వార్డు రాంసింగ్. 4వ వార్డు బాబ్యా నాయక్. 5వ వార్డు అంజలి బాయి. 6వ వార్డు అమిర్య నాయక్. 7వ వార్డు బుజ్జి బాయి. 8 వార్డు సక్రి బాయి. పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 22 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ ప్రెగ్నపూర్ మున్సిపల్ పరిధిలో 2వ వార్డ్ క్యాసారం కి చెందిన వీరముష్టి కృష్ణా వారి భార్య. పుష్ప. ఇద్దరు పిల్లలు ఒక బాబు ఓక పాప మూడవ,రెండవ తరగతి పిల్లలు చదువుతున్నారు. కృష్ణ కుటుంబం రోజు వారి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే వారు. ఆర్థిక సమస్య తో కృష్ణ చనిపోవడం జరిగింది. వీరి ఆర్థిక స్థితి బాగోలేక గ్రామస్తులు చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ కి తెలుపగ కృష కుటుంబానికి ఆర్థిక భరోసాగా వారి భార్య పుష్ప వారి పిల్లల కు 3500 రూపాయల నిత్యావసర సరుకులు, 11500 రూపాయలు కలిపి మొత్తం గా 15000 రుపాయల ఆర్థిక సహయం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్,, కోశాధికారి దొంతుల ఆనంద్, ప్రధాన కార్యదర్శి నాగపూరి రమేష్ సభ్యులు, గుర్రం తులసిదాస్, టెంటు నర్సింలు, పిట్ల ఆంజనేయులు పెద్దురి శ్రీనివాస్, గుర్రం ఆంజనేయులు, యాట ఆంజనేయులు, నాగపురి బాబు, మంగిలిపల్లి నర్సింగరావు గ్రామస్థులు కప్ప భాస్కర్. కిష్టారెడ్డి,నరేష్, కొండల్ రెడ్డి , నర్సింలు, ప్రవీణ్ మరియు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పాలన వ్యవహారాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, డిసెంబర్ 22 : ( సమయం న్యూస్ ):**పంచాయతీ ఎన్నికలు ముగిసినందున పాలన వ్యవహారాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలను నిబద్ధతతో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో మండల ప్రత్యేక అధికారులుగా కీలకపాత్ర పోషించిన జిల్లా అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా జిల్లా అధికారులు తనిఖీ చేయాలని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖలో సిబ్బంది సకాలంలో విధులకు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. డి.ఎం. హెచ్.ఓ, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లు తమ పరిధిలోని ఆసుపత్రుల వైద్యుల హాజరు బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, డ్యూటీ సమయంలో ప్రైవేటు ప్రాక్టీస్ చేయకూడదని, ఇటువంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా అధికారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా మధిర ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగేలా చూడాలని, కల్లూరు, సత్తుపల్లి ఆసుపత్రులను కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హౌసింగ్ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారని, రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో కనీసం వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో 250 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, 6700 ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకొని ఉన్నాయని, వీటిలో కనీసం 750 సంక్రాంతి నాటికి ఇండ్లు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. డిసెంబర్ 24న విద్యా శాఖ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, బీసి సంక్షేమ శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం కలెక్టరేట్ లో సమీక్ష చేయనున్నారని, వీటికి సంబంధించిన అధికారులు, గురుకుల ప్రిన్సిపాల్ సంపూర్ణ సమాచారంతో సమీక్ష కు హాజరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**బాన్సువాడ డిసెంబర్22(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు చేపట్టారు. రామానుజన్ సంఖ్య అయిన 1729 ఆకారంలో విద్యార్థులు కూర్చుని అభిమానం చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా గణిత మేళాను ఏర్పాటు చేశారు. గణిత మేళాలో విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. సంఖ్యలు, సూత్రాల ప్రాముఖ్యతను చాటి చెప్పే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా గణిత ఆటలు నిర్వహించారు. గణితంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థులచే ప్రదర్శింపబడ్డాయి. ఈ కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పిల్లల్లో గణితంపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య మాట్లాడారు. విద్యార్థులలో గణిత నైపుణ్యాలను పెంపొందించడంలో ఆక్స్ఫర్డ్ పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని ఆమె పేర్కొన్నారు. గణితశాస్త్రంలో భారతీయులకు అపారమైన గొప్ప చరిత్ర ఉందని ఆమె తెలిపారు. రామానుజన్ వంటి మహానుభావుల సేవలు ప్రపంచానికి దారి చూపాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పద్మ, తేజస్విని, వీణ, సునీత, మౌనిక, మనీషా, సవిత, సౌభాగ్య, రేఖ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ గణిత మేళా నిర్వహణలో సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొన్నారు.

## ఉమెన్ పోలీస్ స్టేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత

- బోర్ వెల్ పనులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.
- "జిల్లాలో మహిళాల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత"
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్.



**వికారాబాద్, డిసెంబర్,22(సమయం న్యూస్) :** మహిళా పోలీస్ స్టేషన్ ఆధునీకరణ మరియు సిబ్బంది సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, జిల్లా ఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన బోర్ వెల్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి భవన మరమ్మతులు మరియు నిర్వహణ నిమిత్తం మంజూరైన నిధులతో ఈ పనులను చేపట్టినట్లు ఎస్పీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హౌసింగ్ కార్పొరేషన్ నుండి విడుదలైన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఉమెన్ పోలీస్ స్టేషన్ ను మరింతగా అభివృద్ధి చేయాలని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. సరోజా ను ఆదేశించారు. అనంతరం ఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ ఫైల్స్,రికార్డ్స్ లను, స్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రం, బ్యారక్స్ మరియు రైటర్ రూమ్‌లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ సలహాలు, సూచనలు చేయడం జరిగింది. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, కేసుల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉమెన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అత్యంత సున్నితంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. "మహిళా భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలి" అని ఎస్పీ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వాతావరణం ఫిర్యాదుదారులకు భరోసా కల్పించేలా ఉండాలని ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.సరోజా,ఎస్సైలు అనిత, స్రవంతి, శ్వేత మరియు రాణి లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హేట్ స్పీచ్ నిషేధంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం అభినందనీయం

**● జేయు హెచ్ రాష్ట్ర కమిటీ**





ఖమ్మం , డిసెంబర్ 22 :( సమయం న్యూస్ ) తరచుగా గత దశాబ్ద కాలం నుండి దేశంలో హేట్ స్పీచ్ కలిగిస్తున్న దుష్పరి ణాలసామాజిక ఆందోళన నేపథ్యంలో ఇటీవల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిషేధం విధించిందని , ఇదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిషేధం విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించగా ఆయన సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల జమియత్ ఉలేమా ఏ హింద్ ( జి యు హెచ్ ) రాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానోద్దీన్ ఖాస్మి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ లు హర్షం ప్రకటిస్తూ , నిర్ణయాన్ని స్వాగతించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ ఈ హేట్ స్పీచ్ నిషేధంపై నిరంతరం పోరాటం చేశారని , నేడు అది ఫలించడం జరగనున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. హేట్ స్పీచ్ మతాల మధ్య ,వర్గాల మధ్య, మనుషుల మధ్య కలహాలకు కారణంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై నిషేధం విధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన హేట్ స్పీచ్ నిషేధం మార్గం సమాజంలో మతసామరస్యానికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జే యు హెచ్ సెంట్రల్ కమిటీ దీనిపై పోరాటం చేస్తూ వచ్చిందని , పార్లమెంట్లో కూడా దీనిపై నిషేధం విధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రకటించారు.

# నూతనంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్లు

**శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**కొడంగల్,డిసెంబర్,22(సమయం న్యూస్) :**కొడంగల్ నియోజకవర్గం లోని బొంరస్ పేట మండలంలో రోటిబండ తండా సూర్య నాయక్ తండ గుడ్లవని తండా బురాన్ పూర్ మరియు దుద్యాల్ మండల కేంద్రంలో అలాగే తోగపూర్ గ్రామాల్లో సోమవారం ప్రమాణస్వీకారం చేసినటువంటి సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డ్ మెంబర్లను కలిసి వారిని సన్మానించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.మీ నాయకత్వంలో గ్రామం అభివృద్ధి, ఐక్యత, శాంతి మరియు సమృద్ధి వైపు ముందుకు సాగాలని ప్రజల ఆశలను నెరవేర్చుతూ, నిజాయితీ, నిబద్ధతతోప్రజాసేవలో మీరు విజయవంతంగా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం ప్రమాణ స్వీకారం చేస్తున్నటువంటి నూతన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ సభ్యులు మరియు మండల నాయకులు కార్యకర్త   లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు కొత్త పాలనకు శ్రీకారం

• **మండలవ్యాప్తంగా ఘనంగా సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం**



**రాయపోల్, డిసెంబర్ 22 :**మండలంలోని గ్రామాల్లో కొత్త పాలనకు నాంది పలికింది.మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.గ్రామాల స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో నూతన ప్రజాప్రతినిధులు భారత రాజ్యాంగానికి విధేయంగా పనిచేస్తామని ప్రమాణం చేశారు. గ్రామాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్‌లు తెలిపారు.అలాగే గ్రామ అభివృద్ధి ఒక్క పాలకవర్గంతోనే సాధ్యం కాదని, ప్రజల సహకారం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి సూచనలు అందిస్తూ గ్రామస్తులు కూడా తమవంతు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల్లో అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురించాయి.

## జాతీయ లోక్ అదాలత్‌లో సైబర్ బాధితులకు ఊరట

**- 52 కేసులలో రూ. 25,58,000/- రికవరీ: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ఐపీఎస్**



**నారాయణపేట, డిసెంబర్,22(సమయం న్యూస్) :** నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సైబర్ నేరాల బాధితుల కు గణనీ య మైన ఉపశమనం లభించింది. జిల్లా పరి ధి లోని వివిధ పోలీస్ స్టేషన్లకు సంబం ధించిన సైబర్ క్రైమ్ కేసుల్లో మొత్తం 52 కేసులకు 25,58,000/- రికవరీ చేయడ ం అని జిల్లా ఎస్పీ డాక్ట ర్ వినీ త్ ఒక ప్ర కటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాల త్ ద్వారా సైబర్ నేరాల బాధితులకు త్వ రిత న్యాయం లభించడం ఎంతో ప్రయోజనక రమని ఎస్పీ తెలిపా రు. జిల్లా లోని 12 పోలీసు స్టేషన్ల లో 167 క్రైమ్ కేసులు, 364 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ పెట్టీ కేసులు...1513 మొత్తం 2044 కేసులు పరిష్కరించబడ్డాయని వాటికి సుమారు 05 లక్షలు వరకు జరిమానా చెల్లించారు అని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే, ముఖ్యంగా మొదటి గంటలోనే ఫిర్యాదు చేయడం అత్యంత కీలకం అని ప్రజలకు సూచించారు. అలా చేస్తే పోయిన మొత్తం డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే సైబర్ నేరాల విచారణలో సమర్థవంతంగా పని చేసి బాధితులకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా ఐ4జ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు న్యాయ సులభతను కల్పించడమే కాకుండా, సైబర్ నేరాలపై అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



**ఏలూరు, డిసెంబర్, 22 ( సమయం న్యూస్) :** విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్) ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలని, వారిలో శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. తరగతి గదులలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఉన్న అవగాహన విద్యార్థుల యొక్క ప్రదర్శనలలో ప్రస్ఫుటంగా కనబడుతున్నాయని, అందరు విద్యార్థులు కూడా డాక్టర్లు ఇంజనీర్లనే అనే కాకుండా శాస్త్రవేత్తలుగా కూడా అభివృద్ధి చెందాలని, తద్వారా భారతదేశం యొక్క సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసినట్లు అవుతుందని తెలియజేశారు, నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేలా చూడాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రేపటి పౌరుల్ని ప్రతిభ గల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. తల్లికి వందనం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాల కిట్లు ,విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని,, విద్యా ప్రమాణాలు పెంచేందుకు పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించామన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్నారు. సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను చూసి వారిని జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే లు అభినందించారు. లూరు డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ప్రముఖులు చోడే వెంకటరత్నం, రెడ్డి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**పరిగి,మున్సిపల్(మం)డిసెంబర్,22(సమయం న్యూస్)**

ఆధునిక గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ లోగణిత దినోత్సవం ను ఘనంగా జరుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో ఏ గ్రూప్ బి గ్రూప్ సి గ్రూప్ డి గ్రూప్ విద్యార్థులను విభజించి పోటీలు నిర్వహించడం జరిగింది. తర్వాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుచేసి విద్యార్థులతో అమ్మకము అలాగే కొనుగోలు తూకము, డబ్బులపై అవగాహన కల్పించడం జరిగినది. రైతు యొక్క విలువను కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది. అనంతరం వివిధ రకాల ఫార్ములాలను ఆవిష్కరించడం, విద్యార్థులు చార్ట్ లను మోడల్స్ ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులు, ప్రధాన ఆచార్యులు గణిత ఆచార్యులు పాల్గొన్నారు.



## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్**



**నారాయణపేట, డిసెంబర్,22(సమయం న్యూస్) :** మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని ఆయన వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, మద్దయ్య పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## దతర్ పల్లి ఉప్ప సర్పంచ్ కు మెదక్ ఎంపీ సన్మానం



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 22 :** దతర్ పల్లి గ్రామ ఉప్ప సర్పంచ్ గా గె లుపొందిన బారు నాగలక్ష్మి అరవింద్ కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు సన్మానించారు గ్రామ అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎంపీ తెలియజేశారు బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు గ్రామ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని వారికి సూచించారు

## వార్డు మెంబర్‌కు సన్మానం



**రాయపోల్,డిసెంబర్ 22 :**రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామ 7వ వార్డు మెంబర్ నిరుడి సునంద నర్సింలు ను సోమవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల సెక్రెటరీ బంటు చందు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు మెంబర్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా సేవలందిస్తూ గ్రామానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.వార్డు మెంబర్ సునంద నర్సింలు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన ప్రజలకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం..

**సెంట్రల్ బ్యాంక్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్..**



**రాయపోల్ డిసెంబర్ 22.** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ మేనేజర్ దార సింగ్ నాయక్. వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ లు అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంక్ నూతన భవనంలోకి సోమవారం మార్పు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాల్లో సెంట్రల్ బ్యాంక్ సేవలను ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ శాఖ పరిధిలోని ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం టెక్నాలజీ ప్రకారం సేవలను అందించే విధంగా సెంట్రల్ బ్యాంకు నూతన భవనంలోకి మార్చడం జరిగిందని సూచించారు. రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ పరిధిలోని ఏడు గ్రామాల్లో 19 వేల 666 ఖాతాదారులు ఉన్నారని. ఇందుకు అనుగుణంగా 73 కోట్ల లావాదేవీలు నడుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంక్ నూతన భవనం ఏర్పాటు కావడంతో వివిధ గ్రామాలకు సేవలునూతన భవత సౌకర్యాలతో ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సంజయ్ పాల్. బ్యాంక్ సిబ్బంది. బ్యాంక్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నతా పాఠశాలలోగణిత దినోత్సవం



**బొంరస్ పేట మండలం, డిసెంబర్,22(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా బొంరస్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా గణిత క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మొదటి బహుమతి భూమిక & టీం మరియు రెండవ బహుమతి ఆసియా & టీం కు రావడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిలాల్ గణిత ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, అనిల్ కుమార్, మధుకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా యాలాల పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం



**యాలాల మండలం,డిసెంబర్,22(సమయం న్యూస్):** యాలాల పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శివయ్య, ఉపసర్పంచ్ శోభ రెడ్డి, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం పంచాయతీ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ.. యాలాల అభివృద్ధికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో నిధులు తీసుకువస్తానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్ బాబా, నాయకులు బర్నపురి నర్సిములు, అశోక్, ఉమేష్ ఉన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.



**కోస్గి మండలం, డిసెంబర్,22(సమయం న్యూస్):** గణిత శాస్త్రంలో అసమాన ప్రతిభ కనబరిచిన రామానుజన్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిద్రాములు అన్నారు.సోమవారం జాతీయ గణిత దినోత్సవంను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అధికారిక శిక్షణ లేకుండా తన సొంత తెలివితో రామానుజన్ సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణలో విశేష ప్రతిభ కనబరచాడని గుర్తు చేశారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం,రంగోలి క్విజ్ పోటీలు కొనసాగాయి. గణిత గుర్తులు, సూత్రాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భీమయ్య, మల్లేశం, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నవీన ఆదర్శ హై స్కూల్ లో మ్యాథమెటిక్స్ డే



**కొడంగల్, మున్సిపల్, డిసెంబర్,22(సమయం న్యూస్):** కొడంగల్ నవీన ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు.. ముందుగా ప్రిన్సిపల్ డాక్టర్. డి వి నరేష్ రాజ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కలిసి శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. గణిత దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అలాగే గణితమేళ నిర్వహించారు గణితమేళలో విద్యార్థులు వివిధ రకాల చార్టులు , ప్రాజెక్ట్ , వివిధ రకాల మ్యాన్ పరికరాలు విద్యార్థులు తయారుచేసి గణిత మేళలో.. విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ వెంకటయ్య, రాములు, హాకిం,ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ మేయర్‌స్థానం ఎస్సీకమ్యూనిటీకి కేటాయించాలి

: బహుజన జేఏసి



**ఖమ్మం , డిసెంబర్ 22 :( సమయం న్యూస్ ) :** మునిసిపల్ చైర్పర్సన్ , మేయర్ పదవులు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయిన నాటు నుండి ఈరోజు వరకు అన్ని సామాజిక వర్గాల నుండిప్రాతినిధ్యం వహించారని ,ఈసారి ఎస్సీ సామాజిక వర్గానికిమేయర్ పదవికిఅవకాశం కల్పించాలనిబహుజన జేఏసీనాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించిన ఏ ఒక్కరికి కూడా ఇప్పటివరకు మునిసిపల్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ,ఇది సమ సమాజ న్యాయానికి విరుద్ధంగా ఉన్నట్లుగా మేము భావిస్తున్నాం మని బహుజన చేసిన నాయకులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ , డి ఆర్ ఓ , మున్సిపల్‌కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్లకు ఈ మేరకు ప్రతి పత్రాలను సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పద్ధతిలో చూసినా కూడా జనాభా దామాషా ప్రకారం గాని, రొటేషన్ పద్ధతిన గాని ఎస్సీ వర్గానికి అవకాశం లభించలేదు. ఇది ముమ్మాటికీ వివక్షగా , ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా భావించాల్సిన అంశంగా ఉన్నద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంతో అన్నివర్గాలను కలుపుకుపోతున్న విషయం ఉన్నందున ఈ దఫా తప్పనిసరిగా ఖమ్మం మేయర్ గా ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకొని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ గా ఎస్సీకి రిజర్వ్ చేసి , సామాజిక న్యాయం పాటించాలని , ఎస్సి వ్యక్తిని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా నియమించాలని,ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ కుల ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీగా తాము అధికారుల ద్వారా ప్రభుత్వాన్ని కివిజ్ఞప్తి చేస్తున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బహుజన జేఏసీ నాయకులు చీ. సంజీవరావు( తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్,) బద్రు నాయక్ (లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు), దాసరి శ్రీనివాస్( మాల మహానాడు అధ్యక్షులు),జై భీమ్ నారమళ్ళ (అంబేద్కర్ సంఘం,) పి నాగేశ్వరరావు (దళిత సంఘాల ఐక్యవేదిక,) కామా ప్రభాకర్ రావు (మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు,) రామటెంకి అశోక్( నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,) సంతోష్ యాదవ్,(యాదవ సంఘం అధ్యక్షులు,) ఎస్.కె బాజీ, (మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, కోరిపల్లి శ్రీనివాస్ (అధ్యక్షులు మాదిగ హక్కుల దండోరా, )పెల్లూరి విజయ్ కుమార్‌జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ అధ్యక్షులు. ) రోజా బహుజన జెఏసి (మహిళా నాయకురాలు.), కొప్పుల గీత, కిషన్ నాయక్, సిహెచ్ వెంకటేశ్వర్లు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

● రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



**నారాయణపేట, డిసెంబర్,22(సమయం న్యూస్):** రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ 2026 జనవరి 13 లోగా పూర్తి చేయాలని తెలిపారు.నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి వీసీ లో పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వీ సీ అనంతరం మాట్లాడుతూ.... ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ.ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బి.ఎల్.ఓ.లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా చివరి స్థానంలో ఉందని, వారం, పది రోజుల్లో జిల్లా [illegible] పెరగాలని తహసీల్దార్లను ఆదేశించారు. అవసరమైతే పురోగతి లేని బీ ఎల్ వో లను తొలగించి వారి స్థానంలో వేరే వాళ్ళను తీసుకుని పని చేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, సీ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్ కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ



**కొడంగల్ మున్సిపల్,డిసెంబర్,22(సమయం న్యూస్):** సోమవారం రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలం లోని ఎంఎస్ గార్డెన్ లో నిర్వహించిన ఒకటవ రాష్ట్రస్థాయి కరాటే మరియు కుంగ్ ఫూ పోటీలో వికారాబాద్ జిల్లా కొడంగల్ కు సంబంధించినటువంటి కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు వారి వారి విభాగాల్లో ప్రతిభ చాటారు అండర్ 14 %ఎముటేం%కటాస్ విభాగంలో=(1)జ్యోతి బంగారు పతకం(2) నవ్యశ్రీ బంగారు పతకంఅండర్ 17 సంవత్సరాలలో కటాస్ విభాగంలో (1) రాధికా (2) నికితవీరు బంగారు పతకం సాధించగాఅండర్ 17 సంవత్సరాలలో కటాస్ విభాగం లో (1) శివలీలా రెండవ స్థానం సాధించగా వీరికి సర్టిఫికెట్ మరియు మే డల్స్ ఆర్గనైజేషన్ వారు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వీరిని ప్రిన్సిపాల్ ప్రవంతి %ఛ% పాఠశాల సిబ్బంది కరాటే మాస్టర్ కరీం వీరిని అభినందించారు.

# బాలికల బాలుర వసతి గృహాలను సందర్శించి వారికి దుప్పట్లు,స్వెటర్లు అందజేసిన- డీఎస్పీ డిఓ అబ్దుల్ ఖలీల్



**నారాయణపేట, డిసెంబర్,22(సమయం న్యూస్) :** హాస్టల్ లో చదివే విద్యార్థులు అవసరాలను ప్రభుత్వం తీరుస్తున్నదని ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించి ముందుకెళ్లాలని డీఎస్సీ డిఓ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ గురుకుల బాలికల బాలుర వసతి గృహాలను సందర్శించి వారికి దుప్పట్లు ,స్వెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ డివిఆర్ఓ రషీద్,%ఎటొ% చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు..

# నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు పోచారం భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు

**బాన్సువాడ, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**బాన్సువాడ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి ప్రెస్ నోట్ ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామ పాలనలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని స్పష్టం చేశారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామీణ ప్రజలు ఎంతో నమ్మకంతో తమను సర్పంచులు, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని గుర్తుచేస్తూ, ఆ విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా పనిచేయాలని కోరారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి సమస్యపై స్పందించే నాయకత్వం అందించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాలకన్నా గ్రామ ప్రయోజనాలను ముందుంచుకుని పని చేస్తేనే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.గ్రామ ఐక్యతను కాపాడుకుంటూ, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం అందించే విధంగా వ్యవహరించాలని, యువత, మహిళలు, రైతులు, నిరుపేద వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా పనిచేస్తే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తమ పదవిని ప్రజాసేవకు ఒక అవకాశంగా భావించి, గ్రామాల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# జలమండలి ఎండీ ఆకస్మిక తనిఖీ



**మణికొండ డిసెంబర్22( సమయం న్యూస్).:** జలమండలి ఓఅండ్ఎం డివిజన్%-%18, మణికొండ సెక్షన్ పరిధిలో నర్సింగి మెయిన్ రోడ్డులో జంక్షన్ పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.జంక్షన్ పనులు పరిశీలించి, అవసరమైన అన్ని భద్రతా చర్యలు (బ్యారికేడింగ్) తీసుకుంటూ, నిర్దేశిత కాలవ్యవధిలో పని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ల్యాన్సమ్ ఎల్లోరాడో కమ్యూనిటీ వాసులు మంచినీటి కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. శాఖ పరమైన పరిశీలన అనంతరం, 2.2 ఎంఎల్ నర్సింగి 300 మి.మీ వ్యాసం గల డీఐ అవుట్‌లెట్ నుండి జంక్షన్ తీసుకొని, 250 మి.మీ వ్యాసం గల డీఐ లైన్‌ను 110 రన్నింగ్ మీటర్ల పొడవుతో వేయడం ద్వారా 200 మి.మీ వ్యాసం

# ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్!




ఐపీఎల్ అంటేనే సంచలనాలకు మారుపేరు. ముఖ్యంగా ఆటగాళ్ల బదిలీలు, కెప్టెన్ల మార్పులు నెటిజన్లలో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా రాబోయే 2026 సీజన్ కోసం ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతేడాది కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, సీనియర్ ప్లేయర్ కేఎల్ రాహుల్‌ను కొత్త సారథిగా నియమించేందుకు యాజమాన్యం మొగ్గు చూపుతోంది. గత 2025 సీజన్‌లో రిషబ్ పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. అయితే, ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో జట్టు ఫలితాలు రాలేదు. దీంతో పాటు, కేఎల్ రాహుల్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటంతో, ఆయన నాయకత్వంలో జట్టును మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గతంలో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉండటం అతనికి కలిసొచ్చే అంశం.కేఎల్ రాహుల్‌ను మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. వాస్తవానికి 2025 సీజన్ లోనే అతనికి కెప్టెన్సీ దక్కుతుందని భావించినప్పటికీ, అప్పట్లో వ్యక్తిగత కారణాల వల్ల లేదా యాజమాన్యం వ్యూహం వల్ల అక్షర్‌ను ఎంపిక చేశారు. అయితే, తాజా రిపోర్ట్స్ ప్రకారం, రాహుల్ కూడా కెప్టెన్సీ చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో అత్యంత కీలకమైన ఆటగాడు. గత ఐదు ఆరు ఏళ్లుగా అతను జట్టుకు ప్రధాన బలంగా ఉన్నాడు. కెప్టెన్సీ నుంచి తప్పించినప్పటికీ, ఒక కీలక ప్లేయర్‌గా అతను జట్టులోనే కొనసాగనున్నాడు. కెప్టెన్సీ ఒత్తిడి లేకుండా అక్షర్ కేవలం తన ఆల్‌రౌండ్ ప్రదర్శనపై దృష్టి పెడితే జట్టుకు మరింత ప్రయోజనం ఉంటుందని కోచింగ్ స్టాఫ్ భావిస్తున్నట్లు టాక్. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. కేఎల్ రాహుల్ కెప్టెన్సీ పట్ల కొందరు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరికొందరు మాత్రం అక్షర్ పటేల్‌కు మరికొంత కాలం అవకాశం ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. మరికొద్ది రోజుల్లోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ తన తొలి ఐపీఎల్ టైటిల్ కల నెరవేర్చుకోవడానికి చేస్తున్న ఈ మార్పులు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి!

# కేకేఆర్ పెట్టిన ప్రతి పైసాకు న్యాయం చేసిన ముస్తఫిజుర్..




ఐపీఎల్ 2026 వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తఫిజుర్ రెహమాన్ తన సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నాడు. డిసెంబర్ 16న జరిగిన వేలంలో ఊహించని రేటు దక్కించుకున్న ఈ కట్టర్ మాస్టర్, సరిగ్గా ఐదు రోజుల తర్వాత (డిసెంబర్ 21న) మైదానంలో నిప్పులు చెరిగే బంతులతో చెలరేగిపోయాడు. యూఏఈ వేదికగా జరుగుతున్న ఐఎల్టీ20 టోర్నీలో దుబాయ్ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న ముస్తఫిజుర్, కేవలం 23 బంతుల్లోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ముస్తఫిజుర్ తన బేస్ ప్రైస్‌ను రూ. 2 కోట్లుగా నిర్ణయించుకోగా, వేలంలో కేకేఆర్ అతడిని ఏకంగా రూ.9.20 కోట్లకు దక్కించుకుంది. అంటే తను ఆశించిన దానికంటే దాదాపు 5 రెట్లు ఎక్కువ ధర లభించింది. ఈ భారీ ధరపై కొందరు విమర్శలు చేసినప్పటికీ, అబుదాబిలో గల్ఫ్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముస్తఫిజుర్ తన స్పెల్‌తో వారందరికీ సమాధానం చెప్పాడు. 3.5 ఓవర్లలో (23 బంతులు) కేవలం 34 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా గల్ఫ్ జెయింట్స్ కెప్టెన్ జేమ్స్ విన్స్, అజ్మతుల్లా ఒమర్జాయ్ వంటి సెట్ అయిన బ్యాటర్లను అవుట్ చేసి ప్రత్యర్థిని 156 పరుగులకే కట్టడి చేశాడు. ఈ మ్యాచ్‌లో దుబాయ్ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించగా, ముస్తఫిజుర్ తన అద్భుత ప్రదర్శనకు గానూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ముస్తఫిజుర్ వేసే స్లోయర్ కట్టర్లు, డెత్ ఓవర్లలో వేరియేషన్లే అతడికి ఇంతటి డిమాండ్ తెచ్చిపెట్టాయి. వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) కూడా ఇతడి కోసం గట్టిగా పోటీ పడినప్పటికీ, కేకేఆర్ పట్టుబట్టి మరీ భారీ ధర చెల్లించి సొంతం చేసుకుంది. ఐపీఎల్ ప్రారంభానికి ముందే ముస్తఫిజుర్ ఇలాంటి భీభత్సమైన ఫామ్‌లో ఉండటం కేకేఆర్ అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

# రిటైర్మెంట్‌పై రోహిత్‌శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత మాజీ కెప్టెన్, ప్రపంచ నంబర్ 1 వన్డే బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ బలమైన పునరాగమనం చేశాడు. 38 ఏళ్ల ముంబై క్రికెటర్ 2025లో భారతదేశం తరపున 14 వన్డేలు ఆడాడు, రెండు సెంచరీలు మరియు నాలుగు అర్ధ సెంచరీల సహాయంతో మొత్తం 650 పరుగులు చేశాడు. అక్టోబర్ 2025లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన తర్వాత, అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా కూడా ఎంపికయ్యాడు, రోహిత్ మొదటిసారి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు, అతని అంతర్జాతీయ కెరీర్ గురించి చాలా ప్రశ్నలు ఉన్నాయి. అతన్ని భారత వన్డే కెప్టెన్సీ నుండి తొలగించారు, ఇది రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు దారితీసింది. అయితే, రోహిత్ శర్మ తన చివరి సిరీస్‌లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించాడు. అనేక విదేశీ పర్యటనలలో పరుగులు సాధించడంలో విఫలమైన తర్వాత, రోహిత్ శర్మ గురించి అన్ని వైపుల నుండి ప్రశ్నలు తలెత్తాయి. అతను మొదట ఆస్ట్రేలియాలో పరుగులు చేశాడు మరియు తరువాత దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌లో రెండు అర్ధ సెంచరీలు సాధించి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ వారం విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున రోహిత్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది.ఆదివారం (డిసెంబర్ 21), అతను గురుగ్రామ్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాడు, అక్కడ అతను అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తు గురించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ ప్రకారం, అతను వీలైనంత వరకు అగ్రస్థానంలో ఉండాలనుకుంటున్నాడు. అతను ఇలా అన్నాడు, "నా జీవితం కూడా అలాగే ఉండేదిబీ దీన్ని ప్రారంభించడం చాలా కష్టం. కానీ నేను విమానం ఎక్కిన తర్వాత, అది చేరుకున్న ఎత్తు ఇంకా తగ్గలేదు. అదే ముఖ్యమని నేను అనుకుంటున్నాను మరియు ఆ విమానం ఇంత త్వరగా ల్యాండ్ అవ్వాలని నేను కోరుకోవడం లేదు. నేను పైభాగంలో ఉండాలనుకుంటున్నాను." రోహిత్ ఇలా కొనసాగించాడు, "మనందరికీ తెలుసు, అందరూ ప్రయాణించారని నాకు ఖచ్చితంగా తెలుసు. అందుకే నేను విమానం ఉదాహరణను ఉపయోగించాను. విమానం 35,000-40,000 అడుగుల ఎత్తుకు చేరుకున్నప్పుడు, అది బాగా మరియు విశ్రాంతిగా అనిపిస్తుంది, మేము తింటాము మరియు నిద్రపోతాము. అదే జీవితం." మీరు వేగాన్ని పుంజుకున్న తర్వాత, అక్కడే ఉండటం ముఖ్యం, ఆపై ల్యాండింగ్ కూడా ముఖ్యం, కానీ మీరు ఎప్పుడు ల్యాండ్ కావాలనుకుంటున్నారో అది మీపై ఆధారపడి ఉంటుంది.



# విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి శుభ్‌మన్ గిల్




2026 టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొననున్న 15మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. అయితే ఈ జట్టులో టీమ్ఇండియా వైట్‌బాల్ ఫార్మాట్ రెగ్యులర్ వైస్‌కెప్టెన్ శుభ్?మన్ గిల్‌కు చోటు దక్కలేదు. ఇక వరల్డ్‌కప్ కోసం ప్రకటించిన జట్టుతోనే టీమ్ఇండియా 2026 జనవరి నెలలో న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడనుంది. ఈ క్రమంలో గిల్ ఆటను చాలా రోజుల దాకా చూడడం కుదరదేమోనని అభిమానులు ఆందోళన చెందుతున్న వేళ అతడి ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్. గిల్ మరో రెండు రోజుల్లోనే బరిలో దిగనున్నాడు.భారత క్రికెటర్లు జాతీయ జట్టుకు ఆడని సమయంలో దేశవాళీలో ఏదైనా జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బీసీసీఐ ఇప్పటికే నిబంధన తీసుకొచ్చింది. దీంతో టీమ్ఇండియాకు ఆడని సమయంలో ప్లేయర్లు డొమెస్టిక్ క్రికెట్?లో బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలోనే గిల్ కూడా 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. అతడు పంజాబ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ మేరకు పంజాబ్ రీసెంట్‌గా ప్రకటించిన జట్టులో గిల్‌కు చోటు దక్కింది. టీమ్ఇండియా తన తదుపరి వన్డే సిరీస్‌ను వచ్చే నెల 11న ఆడనుంది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఉండనుంది. అయితే ఈ సిరీస్ కంటే మూడు రోజుల ముందే (జనవరి 08) లీగ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. దీంతో టీమ్ఇండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఈ టోర్నీలో ఆడనున్నారు. రోహిత్ ముంబయికి ప్రాతినిధ్యం వహించనుండగా, విరాట్ దిల్లీ జట్టుకు ఆడనున్నాడు. వీళ్లతోపాటు దాదాపు భారత క్రికెటర్లంతా ఈ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉంది.2026 జనవరి 11న న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే టీ20లకు ఎంపికకాకపోయినా, వన్డే సిరీస్‌కు మాత్రం టీమ్ఇండియాకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. ఈ సిరీస్‌లో కివీస్‌తో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్? ఆడనుంది.

**పంజాబ్ విజయ్ హజారే ట్రోఫీ జట్టు:**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్షదీప్ సింగ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారన్, నమన్ ధీర్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), సన్వీర్ సింగ్, రమణదీప్ సింగ్,




# టీ20 క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన లేడీ కోహ్లీ స్మృతి మంధాన

టీమిండియా మహిళల జట్టు అదరగొట్టింది. వన్డే ప్రపంచ కప్ విజయం సాధించిన నెల రోజుల విరామం తరువాత.. గ్రౌండ్‌లోకి అడుగుపెట్టిన భారత మహిళా క్రికెటర్లు మరోసారి అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఈ క్రమంలో టీమిండియా క్రికెట్ క్వీన్, లేడీ కోహ్లీ స్మృతి మంధాన సరికొత్త చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా విశాఖపట్టణం వేదికగా ఆదివారం తొలి టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు బౌలింగ్, బ్యాటింగ్‌లోనూ అదరగొట్టారు. ఫలితంగా స్వల్ప లక్ష్యాన్ని మరో 32 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో విజయం సాధించారు. తద్వారా సిరీస్‌లో బోణీ కొట్టారు. విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన షఫాలీ వర్మ (9) మరుసటి ఓవర్‌లో ఔట్ అయింది. ఆ తరువాత స్మృతి మంధాన, జెమీమా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ఈ క్రమంలో స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. స్మృతి మంధాన మహిళల టీ20 క్రికెట్లో 4వేల పరుగులు పూర్తి చేసిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. అదే సమయంలో మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్లో రెండో బ్యాటర్‌గా నిలిచింది. స్మృతి కంటే ముందు న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ ఈ ఘనత సాధించింది. సుజీ బేట్స్ ఇప్పటి వరకు 177 మ్యాచ్‌లలో 4,716 పరుగులు చేసింది. ప్రస్తుతం స్మృతి మంధాన 154 మ్యాచ్‌లలో 4007 పరుగులు చేసింది. ఇక మూడవ స్థానంలో హర్మన్‌ప్రీత్ కౌర్ ఉంది. ఆమె 183 మ్యాచ్‌లలో 3,669 పరుగులు చేసింది.

# జాకబ్ డఫీ అదిరే ప్రదర్శన

## సర్ రిచర్డ్ హాడ్లీ 40 ఏళ్ల రికార్డ్ బ్రేక్

## వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ

2026 ఐపీఎల్ మినీ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అమ్ముడైన న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ తాజాగా వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో అదిరే ప్రదర్శన చేశాడు. తాజాగా ముగిసిన మూడో టెస్టులోనూ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు దక్కించుకున్నాడు. దీంతో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 15.43 యావరేజ్‌తో ఏకంగా 23 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. దీంతో డఫీకి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఈ క్రమంలోనే అతడు 40ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. తాజా సిరీస్‌తో కలిపి ఈ ఏడాది డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్‌ల్లో 17.11 యావరేజ్‌తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును డఫీ బద్దలు కొట్టాడు. ఈ క్రమంలోనే ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు నేలకూల్చిన కివీస్ బౌలర్‌గా డఫీ రికార్డు సృష్టించాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్‌లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. గత 40ఏళ్లుగా ఈ రికార్డ్ హాడ్లీ పేరిటే ఉంది. అయితే ఈ మ్యాచ్‌తో డఫీ ఆ రికార్డ్‌ను అధిగమించాడు. ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో ఆర్సీబీ జాకబ్ డఫీని కొనుగోలు చేసింది. అతడిని ఆర్సీబీ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల బేస్‌ప్రైజ్‌కు దక్కించుకుంది. ఇక తాజా సిరీస్‌లో అతడు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న డఫీని ఆర్సీబీ కూడా తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దించే అవకాశం ఉంది. ఇదే రేంజ్?లో ఐపీఎల్‌లోనూ వికెట్లు పడగొడితే డఫీకి వరల్డ్ క్రికెట్‌లో మరింత క్రేజ్ రావడం పక్కా! అయితే ఈ మ్యాచ్‌లో కివీల్ ఓపెనర్లు టామ్ లేథమ్, డేవన్ కాన్వే అదిరే ప్రదర్శన చేశారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఈ ఇద్దరూ రెండేసి సెంచరీలతో మోత మోగించారు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలో రెండు ఇన్నింగ్స్‌లలో రెండేసి సెంచరీలు సాధించిన మొదటి ఓపెనింగ్ జోడీగా కాన్వే కాన్వే- టామ్ లేథమ్ చరిత్ర సృష్టించారు. ఈ మ్యాచ్‌లో కాన్వే వరుసగా 227 పరుగులు, 100 పరుగులు చేయగా, టామ్ లేథమ్ 137 పరుగులు, 101 పరుగులు నమోదు చేశాడు.కాగా, సొంగడ్డపై వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌ను న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. తాజాగా జరిగిన మూడో టెస్టులో విండీస్?పై కివీస్ 323 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో 2-0 తేడాతో సిరీస్‌ను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో టామ్ లాథమ్, డేవన్ కాన్వే సెంచరీలతో




రాణించగా, డఫీ బౌలింగ్‌లో అదిరే ప్రదర్శన చేయడం వల్ల కివీస్ భారీ విక్టరీ కొట్టింది.తాజా సిరీస్?విజయంతో 2027 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ రెండో స్థానానికి చేరుకుంది. ఈ సైకిల్?లో ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడిన కివీస్ రెండింట్లో విజయం సాధించింది. ఒక టెస్టు డ్రా చేసుకుంది. దీంతో 77.78 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది. టాప్‌లో ఆస్ట్రేలియా ఆరు మ్యాచ్‌లకు ఆరు విజయాలతో 100శాతం పాయింట్ పర్సెంటేజీతో ఉంది. ఈ పట్టికలో భారత్ 48.15 పాయింట్ పర్సెంటేజీతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

# నార్త్‌లో అఖండ-2 విడుదల

## హిందీ ఆడియన్స్ స్పందన అంతంత మాత్రమే



టాలీవుడ్ సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నటసింహం నందమూరి బాలకృష్ణలకు తెలుగులో ఉన్న స్టార్‌డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆరు పదుల వయసులోనూ తమదైన శైలితో ప్రేక్షకులను మెప్పిస్తూ, యంగ్ హీరోలకు గట్టి పోటీ ఇస్తూ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. తెలుగులో వీరిద్దరికీ అశేషమైన అభిమాన గణం ఉండటంతో పాటు భారీ మార్కెట్ కూడా ఉంది. అయితే నార్త్ మార్కెట్ విషయానికి వస్తే చిరంజీవి, బాలకృష్ణలకు ఆశించిన స్థాయిలో ఫలితాలు దక్కడం లేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి స్వాతంత్ర్య పోరాట యోధుడి కథతో తెరకెక్కిన 'సైరా నరసింహ రెడ్డి' సినిమాతో నార్త్ ఆడియన్స్‌ను టార్గెట్ చేశారు. భారీ బ్జడెట్, పాన్ ఇండియా రిలీజ్, అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటించడం వంటి అంశాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. కానీ హిందీలో పెద్ద ఎత్తున రిలీజ్ చేసినప్పటికీ, సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వసూళ్లు పరిమితంగానే నమోదయ్యాయి. ఆ తర్వాత మలయాళ సూపర్ హిట్ 'లూసిఫర్' రీమేక్‌గా తెరకెక్కిన 'గాడ్ ఫాదర్' తో మరోసారి చిరంజీవి నార్త్ మార్కెట్‌లో తన అదృష్టాన్ని పరీక్షించారు. రాజకీయ నేపథ్యం, పవర్‌ఫుల్ పాత్ర ఉన్నప్పటికీ ఈ సినిమా కూడా హిందీలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇదే సమయంలో నటసింహం బాలకృష్ణ కెరీర్‌లో భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'అఖండ' సినిమాతో నార్త్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులోనే కాదు, హిందీ డబ్బింగ్ వెర్షన్‌కి కూడా యూట్యూబ్, టీవీ ప్రసారాల ద్వారా మంచి ఆదరణ లభించింది. ఈ నేపథ్యంలో 'అఖండ 2: తాండవం' పై హిందీలో కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. సీక్వెల్ నార్త్ మార్కెట్‌లో క్లిక్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ రిలీజ్ తర్వాత పరిస్థితి భిన్నంగా మారింది. హిందీ వెర్షన్‌కు థియేటర్లలో స్పందన నెమ్మదిగా ఉండటంతో వసూళ్లు నిరాశపరిచినట్లు సమాచారం. ఇప్పటివరకు కలెక్షన్లు కోటి రూపాయల మార్క్‌ను కూడా దాటలేదనే ప్రచారం జరుగుతోంది. దీంతో చిరంజీవి హిందీ సినిమాల కంటే బాలకృష్ణ సినిమా మరింత తక్కువ వసూళ్లు సాధించిందన్న చర్చ మొదలైంది. బాలీవుడ్ మార్కెట్‌లో 'అఖండ 2' విషయంలో అంచనాలు ఒకలా, ఫలితాలు మరోలా వచ్చాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజులలో అయిన వీరు అనుకున్నది సాధిస్తారా అన్నది చూడాలి.

# అనిల్ రావిపూడి అదుర్స్

## ఎఐతో ప్రచార వీడియో వైరల్



సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వం-ుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్టాట్రజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.



# దేశభక్తి ఒక్కటే కాదు.. కథాబలం కూడా ముఖ్యం

## ఛావా విజయంపై నటుడు విక్కీ కౌశల్



'ఛావా', 'ధురంధర్'.. ఈ రెండు సినిమాలు ఊహించని స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఈ సినిమాల విజయానికి ప్రధాన కారణం వీటి నేపథ్యం మాత్రమేనని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ రెండూ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కడం వల్లే విజయం సాధించాయంటూ వస్తోన్న కామెంట్స్‌పై విక్కీ కౌశల్ స్పందించారు. అలా అనడం సరికాదని.. నేపథ్యంతో పాటు వీటిలో ఎన్నో ఎమోషనల్ సన్నివేశాలు ఉన్నాయని అన్నారు. 'దేశభక్తి.. సినిమా విజయాలకు ఇది ఒక ఫార్ములా కాదు. అలా చెబితే అవమానించడమే అవుతుంది. దేశభక్తి నిర్వచించలేని ఓ అనుభూతి. దాన్ని మన సినిమాలు, సాహిత్యం, క్రీడలతో నిరంతరం చాటుకుంటూనే ఉండాలి. దేశంపై మనకున్న గౌరవం, ప్రేమకు నిదర్శనమే ఇలాంటి చిత్రాలు. మన దేశం గొప్పతనాన్ని ప్రపంచం ముందు చాటిచెప్పడానికి ఇదో మార్గం. 'ఛావా' లాంటి గొప్ప చిత్రంలో నటించినందుకు నాకెంతో గర్వంగా, ఆనందంగా ఉంది' అని విక్కీ కౌశల్ అన్నారు. శంభాజీ మహారాజ్ వీరగాథగా విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'ఛావా' లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ హిస్టారికల్ ఫిల్మ్ ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూ. 807 కోట్లు వసూలు చేసింది. ఇక తాజాగా వచ్చిన 'ధురంధర్' శత్రుదేశమైన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థల్ని మూలాలతో సహా పెకిలించి.. అంతమొందించేందుకు భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చేపట్టిన రహస్య ఆపరేషన్ నేపథ్యంలో రూపొందింది. దేశభక్తి అంశాలతో ముడిపడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ 17 రోజుల్లో రూ. 845 కోట్లు వసూలు చేసినట్లు చిత్రబృందం తెలిపింది.

# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి

అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.

# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# తెలుగు రుచుల పండుగ

**విజయవాడలో 'ఆవకాయ అమరావతి ఫెస్టివల్'**

**జనవరి 8 నుంచి 10 వరకు నిర్వహణ**

**పర్యాటకానికి, సంప్రదాయానికి పెద్దపీట: ఐఏఎస్ ఆమ్రపాలి**



**విజయవాడ/అమరావతి, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

తెలుగు వారి భోజనంలో అంతర్భాగమైన, జిహ్వాకు కమ్మని రుచిని అందించే ఆవకాయ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు రంగం సిద్ధమైంది. విజయవాడ వేదికగా జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు 'ఆవకాయ అమరావతి ఫెస్టివల్'ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడంలో భాగంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కేవలం పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా, తెలుగు వారి సంప్రదాయ రుచులను, వంటకాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లేలా ఈ ఉత్సవాలు ఉంటాయని వివరించారు. ఈ ఫెస్టివల్ ద్వారా వివిధ రకాల పచ్చళ్లు, సంప్రదాయ వంటకాలను ఒకే వేదికపైకి తెచ్చి సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.


# గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుల కుట్ర

**మంచిని చూడకుండా రాజకీయ విమర్శలే లక్ష్యం**

**ఉపాధి దినాలను 125 రోజులకు పెంచితే తప్పేముంది?**

**గాంధీని ఏనాడూ గౌరవించని వారే నేడు ఆయన జపం చేస్తున్నారు**

**బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజం**



**అమరావతి, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

పేదలకు మంచి జరిగే నిర్ణయమైనా సరే, అది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంది కాబట్టి వ్యతిరేకించాలన్న పడికట్టు భావజాలంతో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు వ్యవహరిస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "వికసిత్ భారత్ – గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్" పథకంపై ప్రతిపక్షాలు వక్రభాష్యాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు.

**గాంధీ ఆశయాల కోసమే మార్పులు**

మహాత్ముడి ఆశయమైన 'గ్రామ స్వరాజ్యం' సాధించే దిశగా, గ్రామీణ వికాసం కోసమే ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చామని విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు తమ కార్యాలయాల్లో ఏనాడూ గాంధీ ఫోటో పెట్టలేదని, ఆయన జయంతి, వర్ధంతికి కనీసం నివాళులర్పించని వారు నేడు గాంధీ పేరు జపిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరంగా ఉందన్నారు. పథకం పేరులో 'భారత్' ఉండటాన్ని కూడా మత కోణంలో చూస్తూ విమర్శించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

**125 రోజులకు పెరిగిన ఉపాధి**

కొత్త చట్టం ద్వారా గ్రామీణుల ఉపాధి దినాలను 125 రోజులకు పెంచామని, ఇది కార్మికులకు మేలు చేసే అంశమని తెలిపారు. అయితే ఉపాధి తగ్గిపోతుందని కమ్యూనిస్టులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో దళారులు, మధ్యవర్తులు ఉపాధి నిధులను కాజేసేవారని, ఇప్పుడు పూర్తిస్థాయి జవాబుదారీతనం తీసుకురావడంతో అవినీతికి చెక్ పడిందని, అందుకే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని ఎద్దేవా చేశారు. కూలీలను నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ఈ మిషన్ లక్ష్యమని పేర్కొన్నారు.

**ప్రజలే బుద్ధి చెబుతారు**

ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ ఈ పథకం గొప్పతనాన్ని అర్థం చేసుకుని సమర్థిస్తున్నాయని, కాంగ్రెస్, కమ్యూనిస్టుల్లా బావిలో కప్పల్లా ఆలోచించడం లేదని అన్నారు. పేదలకు మేలు చేసే ఈ పథకాన్ని గ్రామీణ ప్రజలే ముందుకు తీసుకెళ్తారని, అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టుల కుట్రలను ప్రజలే తిప్పికొడతారని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# పవన్, ఎన్టీఆర్ పిటిషన్లపై విచారణ

**ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# గుంతలు లేని రోడ్లు ప్రభుత్వ సంకల్పం

- నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికీ రోడ్డు వేయిస్తా
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటాం
- అమరావతి నుండి హైదరాబాద్ అనుసంధానానికి ప్రతిపాదనలున్నాయి
- మచిలీపట్నంలో రోడ్డు అభివృద్ధికి భూమి పూజ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి మెరుగైన రోడ్డు సదుపాయం కల్పించి తీరుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మూడు స్తంభాల నేషనల్ హైవే 65లో భాగంగా ఉన్న మూడు స్తంభాల సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ఉన్న 1.20 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. సుమారు రూ.1.38 కోట్ల వ్యయంతో 10 మీటర్ల వెడల్పులో రోడ్డును విస్తరించబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. త్వరలోనే పూర్తి స్థాయి అభివృద్ధి నివేదికను సిద్ధం చేస్తాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.3.50 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో ప్యాచ్ వర్కులతో గుంతలు లేని రోడ్లు చేసి చూపించాం. తర్వాత రూ.8.90 కోట్లతో పలు రోడ్లను అభివృద్ధి చేశాం. మరో రూ.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆర్ అండ్ బీ మంత్రి నుండి ఆమోదం లభించింది. ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల విలువైన రోడ్డు పనుల్ని నియోజకవర్గంలో చేశాం.

త్వరలోనే చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు రోడ్డు, తాళ్లపాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తి చేస్తాం. మరో రూ.69 కోట్లకు ప్రతిపాదనలు పంపించాం. ఆ నిధులు కూడా వస్తే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ప్రాంతానికి రోడ్డు సదుపాయం కల్పించుకుంటాం. విజయవాడ రోడ్డు విస్తరణకు ప్రజలు కూడా మద్దతుగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉంది. అత్యంత సుందరంగా రోడ్డును నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. మురుగు నీటి వ్యవస్థను మెరుగు పర్చేందుకు రూ.13 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. హ్యామ్, అమృత్ 2.0 వంటి పథకాలతో చేయాల్సిన అభివృద్ధి పనుల్ని పూర్తి చేస్తాం. తాగునీరు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తున్నాం. పంచాయతీ రాజ్ శాఖ నుండి రూ.20 కోట్లు కేటాయించినందుకు ఉప ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లోని డ్రైనేజీని అభివృద్ధి చేస్తాం.

మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేసుకుంటున్న నేపథ్యంలో.. రోడ్ల నిర్మాణం కూడా అత్యంత కీలకంగా మారబోతోంది. నాబార్డు నిధులతో అమరావతి–మచిలీపట్నం మధ్య గ్రీన్ ఫీల్డ్ రోడ్డు అభివృద్ధి చేయబోతున్నాం. ఇప్పటికే విజయవాడకు ఆరులైన్ల రోడ్డు మార్గం ఉండగా.. తెలంగాణ ప్రభుత్వం నుండి 12 వంసల విస్తరణకు కేంద్రానికి ప్రతిపాదనలు అందాయి. అదే సమయంలో మచిలీపట్నం–రేపల్లె–నడికుడి మీదుగా తెలంగాణకు రైలు మార్గం అభివృద్ధికి ప్రతిపాదనలు వచ్చాయి. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ కూడా సిద్ధంగా ఉంది. త్వరలోనే రైల్వే, నేషనల్ హైవే సంస్థలతో సమావేశం నిర్వహించి భవిష్యత్ ప్రణాళికలను ప్రకటిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# రైతు ఆదాయం పెంచినప్పుడే అసలైన అభివృద్ధి

**మచిలీపట్నంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో గోదాము నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

రైతుకు మెరుగైన ఆదాయం కల్పించినపుడే అసలైన అభివృద్ధి సాకారమైనట్లు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన రెండు గోదాముల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. పంట పండించిన రైతు గిట్టుబాటు ధర వచ్చే వరకు పంటను నిల్వ చేసుకునేందుకు వీలుగా మార్క్ ఫెడ్ పని చేస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో తొలిసారి రూ.6.50 కోట్ల వ్యయంతో మచిలీపట్నంలో గోదాములు నిర్మించడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడంతో పాటుగా, ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు చేపట్టడం మరింత ఆవశ్యకరం అన్నారు. ఇలాంటి గోదాముల కారణంగా రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ చేసుకునేందుకు అవకాశం కల్పించొచ్చునన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా గోదాములు నిర్మించాలని మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజును సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కార్పొరేటర్ అనిత, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి 'డిజిటల్ ఫోరెన్సిక్ ల్యాబ్'

- రూ. 1.36 కోట్లతో సిద్ధార్థ విద్యాసంస్థల్లో ల్యాబ్ ఏర్పాటు
- ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ
- యువత రాజకీయాల్లోకి రావాలి.. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**మచిలీపట్నం, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన సైబర్ భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ ప్రయోగశాలలు ఎంతగానో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం సాయంత్రం పెనమలూరు నియోజకవర్గంలోని కానూరులో ఉన్న సిద్ధార్థ విద్యాసంస్థల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కె.వి. రావు సైబర్ సెక్యూరిటీ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్ లాబొరేటరీ'ని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. కాకినాడ సీ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ కె.వి. రావు అందించిన రూ. 1.36 కోట్ల విరాళంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

**అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులదే**

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ నేరాలు, దోపిడీలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లకు వచ్చే సందేశాలను పొరపాటున క్లిక్ చేస్తే ఖాతాల్లోని డబ్బు మాయమవుతోందని, ఇటువంటి మోసాలను అరికట్టడానికి ఈ ఫోరెన్సిక్ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఇక్కడ మెరుగైన శిక్షణ పొంది, గ్రామస్థాయి నుంచి ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖకు కూడా ఈ ల్యాబ్‌తో అనుసంధానం చేసి సాంకేతిక శిక్షణ ఇప్పించాలని సూచించారు. రాజకీయాలు భ్రష్టు పట్టిన ప్రస్తుత తరుణంలో, మంచి భవిష్యత్తు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

**అన్ని జిల్లాల్లోనూ ఇవి అవసరం**

డిప్యూటీ స్పీకర్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా సిద్ధార్థ విద్యాసంస్థల్లో ఇంతటి అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారీ విరాళం అందించిన దాత కె.వి. రావును ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పూర్వపు 13 జిల్లాల్లోనూ ఇటువంటి సైబర్ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం సిద్ధార్థ విద్యాసంస్థల యాజమాన్యం దాత కె.వి. రావును, స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అధ్యక్షుడు ఎం. రాజయ్య, కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. వెంకటేశ్వరరావు, ప్రో వీసీ ఏ.వి. రత్న ప్రసాద్, పిన్నమనేని వైద్య కళాశాల డైరెక్టర్ సి.వి. రావు, డీన్‌లు, హెచ్‌ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యాక మాట్లాడడం తగ్గింది

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి**

**విజయవాడ, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితం, స్పీకర్ బాధ్యతలు, సైబర్ నేరాలు, యువత పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ కావడానికి ముందు తాను ఎక్కువగా మాట్లాడే వాడినని, స్పీకర్ అయిన తర్వాత మాత్రం నోటికి ప్లాస్టర్ వేసినట్టయ్యిందని వ్యాఖ్యానించారు. సభలో కూర్చుని ఆదేశాలు ఇవ్వడం తప్ప గత రెండేళ్లుగా మాట్లాడే అవకాశం లేదని అన్నారు. స్పీకర్ పదవి చాలా బాధ్యతాయుతమైనదని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక, టెక్నాలజీ పెరుగుతున్నందుకు సంతోషమే కానీ, అదే స్థాయిలో నేరాలు కూడా పెరుగుతున్నాయని అయ్యన్న పాత్రుడు ఆందోళన వ్యక్తం చేశారు. మనకు తెలియకుండానే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు మాయం అవుతోందని, సైబర్ నేరాలు తీవ్ర స్థాయికి చేరాయని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందని వెల్లడించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి ఈ కాలేజీకి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్న అయ్యన్న పాత్రుడు.. సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కాలేజీ యాజమాన్యం చేసిన మంచి పని అని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి టెక్నాలజీ అరుదని, సైబర్ క్రైమ్‌పై మొదటిసారి ఈ స్థాయిలో టెక్నాలజీని ఇక్కడ తీసుకువచ్చారని అన్నారు. ఈ విభాగం కోసం కేవీ రావు రూ.1 కోటి 37 లక్షలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం డిజిటల్ వినియోగం భారీగా పెరిగిందని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖకు టెక్నాలజీపై పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో పర్యాటకుల భద్రతకు
# టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ

**ఆంధ్రప్రదేశ్ సురక్షితం అనే భావన పర్యాటకుల్లో కలగాలి**

- ఆంధ్రప్రదేశ్ సురక్షితం అనే భావన పర్యాటకుల్లో కలగాలి
- పర్యాటక ప్రదేశాల్లో ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అమలు
- కుటుంబ పర్యాటకులకు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- టూరిజం హాట్ స్పాట్లలో హెలీపోర్టులు అభివృద్ధి, నిర్ణీత కాలవ్యవధిలో ప్రణాళికలు అమలు చేయాలి
- అటవీ, పర్యటక, దేవాదాయ, రోడ్లు భవనాల శాఖల మంత్రుల సమన్వయ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



**అమరావతి, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

'మన రాష్ట్రంలో పర్యటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. వాటిని అందిపుచ్చుకునే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి. రాష్ట్రానికి వచ్చే పర్యటకుల భద్రతకు 100 శాతం భరోసా ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా సురక్షితం అన్న భావన పర్యాటకుల్లో కలగాలి. అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉంది' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యటకులు సంతోషంగా తిరిగి వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ తరలి వచ్చినప్పుడు వారికి భద్రమైన పరిస్థితులు కల్పించాలనీ, మహిళ పర్యటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. సోమవారం రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యటక, దేవాదాయ, రోడ్లు మరియు భవనాల శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు, రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో యువత, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు పర్యాటక శాఖలో అద్భుత అవకాశాలు ఉన్నాయి. టూరిజం హాట్ స్పాట్లను గుర్తించడం, అక్కడ సౌకర్యాలు మెరుగుపర్చడం ద్వారా దేశ, విదేశాల నుంచి పర్యటకులను ఆకర్షించవచ్చు. ఆయా ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేయవచ్చు. అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. నిర్ణీత సమయంలో వాటిని అమలు చేయాలి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, నేను చాలా సందర్భాల్లో టూరిజం పాలసీపై చర్చించాం. పర్యాటక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల్లో అత్యంత ప్రాధాన్యతాంశం భద్రత. రాష్ట్రంలో ఏ మూలకి వెళ్లినా భద్రతకు ఇబ్బంది ఉండదు అన్న భావన టూరిస్టుల్లో కల్పించాలి. ప్రకృతిని ఇష్టపడుతూ అటవీ ప్రాంతాల్లో పర్యటించేవారికి తగిన భద్రత అందించాలి. పర్యటక ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎకో టూరిజం అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల్లో మన సంస్కృతి, సామాజిక పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. పర్యటకులతో ఎలా మసలుకోవాలి అనే అంశంపై ఒక ప్రవర్తనా నియమావళి తీసుకువచ్చి, దాన్ని కచ్చితంగా అమలు చేయాలి. ఉల్లంఘనలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ముఖ్యంగా హోటల్స్ నిర్వాహకులు, ట్రావెల్స్ నిర్వాహకులు ఈ నియమావళి కచ్చితంగా పాటించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

### ప్రకృతి సంపదను వారసత్వ సంపదగా గుర్తించాలి

టూరిజం హాట్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో హెలీ టూరిజం అభివృద్ధి చేయాలి. అన్ని పర్యటక ప్రాంతాల్లో ఒక తరహా ఆర్కిటెక్చర్ ఏర్పాటు చేయాలి. మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆర్కిటెక్చర్ ని అభివృద్ధి చేయాలి. అది అంతరించిపోయిన కళలకు పునరుజ్జీవం పోసేదిగా ఉండాలి. రాష్ట్రంలో ఏ మూలకి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నామన్న భావన పర్యటకులకు కలగాలి. 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం వెంబడి అడ్వెంచర్ టూరిజం, కృష్ణా, గోదావరి జలాల్లో బోట్ రేసులు వంటి వాటిని నిర్వహించడం ద్వారా ఆకర్షించాలి. మంగళగిరి, కొండపల్లి, సిద్ధవటం తదితర కొండ ప్రాంతాల్లో పర్వతారోహణకు అనువైన పరిస్థితులు కల్పించాలి. పార్వతీపురం మన్యం ప్రాంతానికి వెళ్లిన సమయంలో అద్భుతమైన ప్రకృతి ప్రాసాధిత దృశ్యాలు వీక్షించే అవకాశం దక్కింది. అలాంటి ప్రాంతాలను వారసత్వ సంపదగా గుర్తించి పరిరక్షణకు ఏర్పాట్లు చేయాలి.

### మరిన్ని శాఖలను భాగస్వాముల్ని చేయాలి

మన కవుల గొప్పదనాన్ని భావితరాలకు అందించేలా శ్రీ గుర్రం జాషువా గారు, కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు, శ్రీ గురజాడ అప్పారావు గారు, మొల్లమాంబ తదితరుల ఇళ్లను పరిరక్షించి, వాటిని సాహితీ సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలి. సమాజాన్ని ఆధ్యాత్మిక, సేవా మార్గం వైపు నడిపిన మన అవధూతలు శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి, శ్రీ కాశీనాయన తదితరుల ఆశ్రమాలను స్పిరిట్యువల్ సర్క్యూట్ గా తీర్చిదిద్దాలి. అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రాంతంలో ఉన్న జంగిల్ బెల్స్ సమస్యను పరిష్కరించాం. పర్యాటక అభివృద్ధిలో టూరిజం, అటవీశాఖలతో పాటు గిరిజన సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖలను కూడా భాగస్వామ్యం చేయాలి. ఎలాంటి ప్రణాళిక రూపొందించినా నిర్ణీత కాల వ్యవధిలో వాటిని పూర్తి చేయాలి" అన్నారు. ఇందుకు సంబంధించి తదుపరి సమావేశం జనవరి 6వ తేదీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు శ్రీ మల్లికార్జునరావు, ఉన్నతాధికారులు శ్రీ అజయ్ జైన్, శ్రీమతి ఆమ్రపాలి, శ్రీమతి శాంతిప్రియ పాండే, శ్రీ రాహుల్ పాండే, శ్రీ శరవణన్, శ్రీ రామచంద్ర మోహన్, శ్రీ శ్రీనివాస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శ్రీ కృష్ణబాబు, శ్రీ కాంతిలాల్ దండే, శ్రీ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

# తరుచూ తాగునీటి పరీక్షలు చేయాలి

- మూడు రీజియన్లల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు
- ప్రజల కోణంలో ఆలోచించే ప్రభుత్వ సేవలందించాలి
- ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

ప్రజల కోణంలో ఆలోచించేలా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవలు ఏ విధంగా అందుతున్నాయనే అంశంపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రజలకు సంతృప్తికరంగా సేవలందించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఎలా చూస్తున్నారనే కోణంలో విశ్లేషించాలి... దానికి అనుగుణంగా సేవలందించడంలో మార్పులు చేర్పులు చేసుకోవాలి. గంజాయి కట్టడిపై పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి... రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు మరింతగా అమలు చేయాలి. గంజాయి కట్టడిపై మూడు రీజియన్లల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాల్లో నేనూ పాల్గొంటాను. గంజాయి నివారణకు, డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చాలా వరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అయినా అందర్నీ భాగస్వాములను చేసేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలి. గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి మూడు ప్రాంతాల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేద్దాం. అమరావతి, తిరుపతి, విశాఖల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు పెట్టండి. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల్లో ప్రజా భాగస్వామ్యం ఉండేట్టుగా చూడాలి. వీధి దీపాలు, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు. సరఫరా చేసే తాగునీటికి సంబంధించిన పరీక్షలు చేపట్టాలి... వాటిని ప్రజలకూ వివరించాలి. ఎక్కడైనా తాగునీటిలో కలుషితం జరిగిందని వెల్లడైతే... అలెర్ట్ కావాలి. హాస్టళ్లల్లో తాగునీటి, పారిశుద్ధ్యం వంటి విషయాల్లో ఏ మాత్రం అలక్ష్యం చేయొద్దు. ఆర్వో ప్లాంట్లు లేని హాస్టళ్లల్లో త్వరితగతిన ప్లాంట్లను ఏర్పాటు చేయండి. క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయాలకు రావాల్సిందే. ఫైళ్ల మానిటరింగ్, అటెండెన్స్ వంటి అంశాలను ఆర్టీజీ సెంటర్ ఎప్పటికప్పుడు నివేదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

- సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో కలెక్టర్, ఎమ్మెల్యే



**ఏలూరు, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి, వారిని భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను (సైన్స్ ఫెయిర్) ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం డాక్టర్లు, ఇంజనీర్లే కాకుండా నూతన ఆవిష్కరణలు చేసే శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తరగతి గదుల్లో దాగి ఉన్న విద్యార్థుల సృజనాత్మకత ఈ ప్రదర్శనల్లో స్పష్టంగా కనిపిస్తోందని, జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. తల్లికి వందనం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాల కిట్లు, పౌష్టికాహారంతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. పేరెంట్స్-టీచర్స్ మీట్ ద్వారా విద్యా ప్రమాణాలు పెంచామని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయని వివరించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, నాయకులు చోడే వెంకటరత్నం, రెడ్డి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో వైభవంగా
# ధనుర్మాస ఉత్సవాలు

**భక్తులను పరవశింపజేసిన ఏడవ పాశుర పారాయణం**

**సింహాచలం, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. దేవస్థాన కార్యనిర్వహణ అధికారిణి (ఈవో) శ్రీమతి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, సోమవారం ఉదయం ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో తిరుప్పావై సేవా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోదాదేవి రచించిన తిరుప్పావైలోని ఏడవ పాశురమైన "కీచు కీచెన్రు ఎంగుమ్.." విన్నపం, ప్రవచన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోదా-రంగనాథుల దివ్య విగ్రహాలకు అర్చక స్వాములు విశేష అర్చనలు చేశారు. ఈ పాశుర అంతరార్థాన్ని ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ భక్తులకు వివరించారు. గోదాదేవి ఒక గోపికను నిద్రలేపుతూ భక్తి మార్గంలోని ఆనందాన్ని ఈ పాశురంలో వర్ణించారని ఆయన తెలిపారు. తెల్లవారుజామున భరద్వాజ పక్షులు చేసే కిలకిలరావాలు, పెరుగు చిలుకుతున్నప్పుడు వచ్చే కవ్వపు శబ్దాలు అంతటా వినిపిస్తున్నాయని, ఇది భగవంతుని సేవకు అనువైన సమయమని గోదాదేవి తెలియజేశారని వివరించారు. ప్రాపంచిక విషయాల నుంచి మేల్కొని, భాగవతోత్తముల గోష్ఠిలో చేరడం వల్ల కలిగే పుణ్యాన్ని, భగవంతుని నామస్మరణలోని మాధుర్యాన్ని ఈ పాశురం ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు, అధికారులు, సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే
# అత్యధిక ప్రాధాన్యత

**తిరుపతి కలెక్టరేట్‌లో వినతులు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్**

**వేగవంతమైన పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశం**

**కౌంటర్లు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన**



**తిరుపతి, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సాదర స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన వారి వినతి పత్రాలను స్వయంగా స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా విని, వాటికి తగు పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.

### కౌంటర్ల పరిశీలన

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి మంత్రి ఫిర్యాదుల స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. పీజీఆర్ఎస్ వెబ్ పోర్టల్‌లో అర్జీల నమోదు ప్రక్రియను, రసీదులు ఇచ్చే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని మంత్రి సూచించారు.

## అసోం రాజధాని గౌహతిలో
# శ్రీవారి ఆలయం

**25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి**

**తిరుమల, డిసెంబర్ 22 (సమయం న్యూస్):**

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ చైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు.